జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | మంగళవారం 29 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :256 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

# 1.66 లక్షల మంది అనర్హులు

- అక్టోబర్ 9న ఓటర్ల తుది జాబితా
- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా సమర్పించిన ఎన్యూమరేషన్ పత్రాల్లో అవసరమైన వివరాలు నింపలేదని ఓటర్లకు నోటీసులు జారీ
- 44,24,411 మంది విచారణను ఆదివారానికి పూర్తి చేసింది.
- తుది ఓటర్ల జాబితా అక్టోబర్ 9న విడుదల
- 1.66 లక్షల మందిని అనర్హులుగా తేల్చిన ఈసీ



**అమరావతి**

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా సమర్పించిన ఎన్యూమరేషన్ పత్రాల్లో అవసరమైన వివరాలను నింపకపోవడం, తప్పులు, అసంపూర్ణంగా సమాచారాన్ని అందించడం వంటి కారణాలతో నోటీసులు అందుకున్న 44,24,411 మంది ఓటర్లకు సంబంధించిన విచారణను భారత ఎన్నికల సంఘం ఆదివారానికి పూర్తి చేసింది.

అనర్హులుగా 1,66,279 మంది : నోటీసులు అందుకున్న 44,24,411 మంది ఓటర్లలో 1,66,279 మందిని అనర్హులుగా తేల్చింది. 42,01,092 మందిని తుది జాబితాలో కొనసాగించాలని నిర్ణయించింది. మరో 57,040 మంది విచారణ పూర్తయినప్పటికీ వారు సమర్పించిన ఆధారాల పరిశీలన కొనసాగుతోంది. 4,434 మంది విచారణ ఇంకా పెండింగ్‌లో ఉంది. అర్హులుగా 96 శాతం మంది : జులై 31న ఎన్నికల సంఘం ముసాయిదా జాబితా విడుదల చేసింది. 3,71,38,182 మంది ఓటర్ల వివరాలను అందులో ప్రచురించింది. ఎన్యూమరేషన్ పత్రాల్లో వివరాలు సరిగ్గా నింపలేదనే కారణంతో 44,28,845 మందికి నోటీసులిచ్చింది. దాదాపు విచారణ పూర్తి చేసి 96 శాతం మందిని - మిగతా3లో

## ‘సర్’ వివాదం
## సీఈసీ రాజీనామాకు ఖర్గే డిమాండ్.. ప్రతిపక్షంపై నడ్డా ఫైర్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు
- ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాల విమర్శలు
- ఖర్గే వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా





## నేపాల్‌లో జలవిలయం..

- 6 సెకన్లలో కళ్లముందే కుప్పకూలి నదిలో కలిసిపోయిన భారీ కొండ
- ఈ ఘోర విపత్తుకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి
- వరదలు, కొండచరియల వల్ల 24 మంది మృతి, పలువురు గల్లంతు
- హిమపాతంలో చిక్కుకుని మరో ఇద్దరు మృతి, 10 మంది గల్లంతు

## తుఫాన్ నష్టం

- 44,029 హెక్టార్లలో వ్యవసాయ పంటలు
- 1,734 హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం
- ఎన్యుమరేషన్‌లో వేగం పెంచాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు



**అమరావతి**

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వ్యవసాయ, ఉద్యానవన పంటలకు జరిగిన నష్టానికి సంబంధించిన ఎన్యుమరేషన్ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తుఫాన్ కారణంగా పంటలకు జరిగిన నష్టంపై అందిన ప్రాథమిక నివేదికలు, ఇప్పటివరకు జరిగిన ఎన్యుమరేషన్ పురోగతిని మంత్రి సమీక్షించారు. తుఫాన్ ప్రభావంతో వివిధ జిల్లాల్లో వ్యవసాయ, ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వాస్తవ నష్టాన్ని పక్కాగా గుర్తించడం అత్యంత ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. బాధిత రైతుల వివరాల నమోదులో ఎలాంటి లోపాలకు తావులేకుండా, - మిగతా3లో

## భారత్‌తో మాది మంచి భాగస్వామ్యం

- కానీ ఉపయోగించుకోలేకపోయాం: ఆస్ట్రేలియా ప్రధాని
- భారత్, ఆస్ట్రేలియా భాగస్వామ్యం మరింత పెరగాల్సి ఉందన్న అల్బనీస్
- ప్రధాని మోదీతో కలిసి సంబంధాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్న ఆస్ట్రేలియా ప్రధాని
- డిసెంబరులో భారత్‌కు వ్యాపార ప్రతినిధి బృందంతో పర్యటన



## తెలంగాణ సీజేకు ప్రమోషన్

- ముగ్గురు జడ్జిలను సిఫారసు చేసిన సుప్రీంకోర్టు కొలీజియం
- మూడు రాష్ట్రాల హైకోర్టు సీజేలను సుప్రీంకోర్టు జడ్జిలుగా పదోన్నతికి సిఫారసు
- తెలంగాణ, గుజరాత్, ఢిల్లీ హైకోర్టు సీజేల పదోన్నతికి సిఫారసు
- నేటి సమావేశంలో సిఫారసుకు ఆమోదం తెలిపిన కొలీజియం



## రిజర్వాయర్ల నిర్వహణకు రూ.160 కోట్లు విడుదల



- మంత్రి నిమ్మల రామానాయుడు
- గత ప్రభుత్వం రద్దు చేసిన సాగునీటి సంఘాల వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ధరించి రైతులకు కొండంత భరోసా కల్పించారు
- ఎల్‌నినో వంటి క్లిష్ట పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న పరిమిత జల వనరులను సమర్థవంతంగా వినియోగించడంలో సాగునీటి సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి

**అమరావతి**

కాలువలు, డ్రెయిన్లు, రిజర్వాయర్ల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓఅండ్ఎం) పనులకు సంబంధించి రూ.160 కోట్ల బిల్లులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో నిర్లక్ష్యానికి గురై, దెబ్బతిన్న సాగునీటి వ్యవస్థను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి గాడిలో పెడుతోందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన సాగునీటి సంఘాల వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ధరించి రైతులకు కొండంత భరోసా కల్పించారని- మిగతా3లో



## హార్మూజ్ జలసంధి నుంచి అమెరికా దళాలను తరిమికొట్టాం

- హెజ్‌బొల్లా మాజీ నాయకుడు హసన్ నస్రల్లా వర్ధంతి సందర్భంగా మొజ్తబా ఖమేనీ ఇరాన్ పౌరులను ఉద్దేశించి ఒక ప్రత్యేక సందేశం
- అమెరికా మళ్లీ దాడులకు దిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇరాన్ విదేశాంగమంత్రి వార్నింగ్
- త్వరలోనే శత్రువులను అరేబియా సముద్రం నుంచి కూడా తరిమికొడతాం
- హార్మూజ్ జలసంధిలో శత్రుదేశాలు స్వేచ్ఛగా సంచరించకుండా తమ దళాలు అడ్డుకున్నాయి

## జలవనరుల పరిరక్షణ, కాలుష్య నివారణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

- జలవనరులు కలుషితం కాకుండా చూడాలని ఆదేశం
- ఆక్వా వ్యర్థాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష
- ఆక్వా వ్యర్థాల నుంచి వచ్చే అనర్థాల నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు
- ప్రాసెసింగ్ యూనిట్లలో పర్యావరణ ప్రమాణాల అమలుకు ప్రత్యేక పర్యవేక్షణ
- పరిమితికి మించి హానికారక రసాయనాలు ఉండడం వల్ల నదులు, కాలువలు, భూగర్భ జలాలు కాలుష్యం బారినపడుతున్నాయి



**అమరావతి**

ఆక్వా వ్యర్థాల కారణంగా జలవనరులు కలుషితం కాకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్? ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆక్వా ప్రాసెసింగ్, ఆక్వా ప్రీ-ప్రాసెసింగ్ యూనిట్లు నిర్దేశిత పర్యావరణ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చూడాలన్నారు. ఆక్వా కాలుష్యంపై ఇవాళ మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. శుద్ధి చేయని ఆక్వా వ్యర్థాల్లో పరిమితికి మించి హానికారక రసాయనాలు ఉండడం వల్ల నదులు, కాలువలు, భూగర్భ జలాలు కాలుష్యం - మిగతా3లో

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని నిరసన

**గుంతకల్లు సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** భారత ఎన్నికల సంఘం స్వతంత్రతను, విశ్వసనీయ తను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని సోమవారం స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు జగ్గలి రమేష్, కసాపురం రమేష్, సురేంద్ర మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాల భద్రత వంటి అంశాల్లో ఎన్నికల కమిషన్ వ్యవహారశైలిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవు తున్నాయని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా కాకుండా రాజ్యాంగబద్ధంగా, స్వతంత్రంగా పనిచేయాలని వారు అన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడేందుకు జ్ఞానేశ్ కుమార్‌ను పదవి



నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు విరుపాక్షి, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు చంద్రశేఖర్,షాప్, రాము నాయక్, తిమ్మప్ప, వెంకీ, వంశీ, ఖాదర్, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ పార్టీ కార్యకర్తలకు గుర్తింపు కార్డులు పంపిణీ



**దువ్వూరు,సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలోని సిసివి ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన వైస్సార్సీపీ పార్టీ కార్యకర్తలకు గుర్తింపు కార్డులు పంపిణీ కార్యక్రమం మాజీ శాసన సభ్యులు శెట్టిపల్లె రఘురామి రెడ్డి చేతుల మీదుగా సోమవారం పార్టీ కార్యకర్తలకు ఐడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, గ్రామస్థాయిలో కార్యకర్తలు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వివి స్వామి,బొంతపల్లె వెంకట సుబ్బా రెడ్డి, మూల్ల పల్లె వాహబ్,మండల వైఎస్సార్సీపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవా సంకల్ప్‌లో అంగన్వాడీ సిబ్బందికి ఘన సన్మానం

నిస్వార్థ సేవలను గుర్తించి గౌరవించడమే సేవా సంకల్ప్ లక్ష్యం





**కూనవరం, సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి ):** కూనవరం మండలం జగ్గవరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మల్లం రాధ, ఆయా వెట్టి లక్ష్మిలను పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నోముల రామారావు మాట్లాడుతూ.. చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు గర్భిణీలు, బాలింతలకు సేవలు అందిస్తూ ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఎదిగేందుకు అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు కరక పవన్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సుధారాణి మాట్లాడుతూ.. నిస్వార్థంగా సేవలందిస్తున్న వారిని గుర్తించి గౌరవించడమే సేవా సంకల్ప్ అభియాన్ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని నెలరోజుల పాటు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ( పి ఎం ఎం వి వై) , మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి తదితర సంక్షేమ పథకాలతో పాటు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు నారాయణ, కరక బుజ్జి, మడకం చంద్రయ్య, గెద శ్రీనివాస్, జిల్లా నాయకులు నోముల సత్యనారాయణ, తుష్టి వీరబాబుతో పాటు గ్రామ మహిళలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## చొప్పెల్ల గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ. 60,116 భారీ విరాళం

**ఆలమూరు సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఘనంగా పునఃనిర్మించిన చొప్పెల్ల గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు లేటు పేరూరి జగన్నాధం,చెల్లాయమ్మ దంపతుల కుమారుడు లేటు పేరూరి సుందరరామయ్య, సత్యవతి ల జ్ఞాపకార్థంవీరి కుమారులు పేరూరి జగన్మోహన్ రావు,వేణి వీరి కుమార్తెలు లక్ష్మి సత్య వాణి, ఉమా ప్రశాంతి (బెంగుళూరు వాస్తవ్యులు), పేరూరి సత్యనారాయణ రావు, సత్యవల్లి వీరి కుమారుడు,కుమార్తె సుందర్ కుమార్ సాయి జ్యోతి (హైదరాబాద్ వాస్తవ్యులు) రూ. 60,116 ల భారీ విరాళాన్ని ఆలయ కమిటీ వారికి సోమవారం అమ్మవారి దర్శనం అనంతరం అందజేశారు. శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు భారీ విరాళాన్ని ఇచ్చిన దాతలను ఆలయ కమిటీ వారు అభినందించి దాతలకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసారు. శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి వచ్చిన విరాళాలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆలయ ప్రతిష్ట జరిగిన నాటి నుండి ప్రతీ శుక్రవారం అమ్మ వారికి పంచామృత అభిషేకము, ప్రత్యేక అలంకరణ, అష్టోత్తర కుంకుమార్చన, పులిహోర ప్రసాదశీ వితరణ మరియు నిత్య ధూప దీప నైవేద్య కార్యక్రమాలు... అంగరంగ వైభవం గా అమ్మవారి వార్షికోత్సవం, చండీ హోమము, కుంభాభిషేకం,జాతర మరియు తీర్థ మహోత్సవ కార్యక్రమాలు, శాకంబరీ అలంకరణ, సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమం పలు గ్రామాలకు అమ్మవారి సారె పంపకం, వృద్ధులకు యాచకులకు అనాధ మహిళలకు చీరల పంపిణీ...అమ్మవారి బ్యాంక్ అకౌంట్లో 6 లక్షల రూపాయలు ఫిక్స్ డిపాజిట్... ఒక



లక్ష 40 వేల రూపాయలతో త్రీ కె.వి సోలార్ సిస్టం ఏర్పాటు 55 వేల రూపాయలతో అమ్మవారి ఉత్సవ విగ్రహం ఏర్పాటు 35వేల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రదక్షిణ కొరకు మ్యాట్స్ ఏర్పాటు... 45 వేల రూపాయల వ్యయంతో 4సౌండ్ బాక్సులు,మిక్సర్,వైర్లెస్ మైక్ సిస్టం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు పిల్లా నారాయణ మూర్తి(పిఎన్ఎమ్), మురకొండ సూర్యచంద్రరావు (సూరి బాబు), అన్యం ఏసు, నందపునీడి గోవింద రాజు, సుంకర శ్రీరాములు(శ్రీరామ్) తెలియజేసారు.

## వీఆర్ఏల సమ్మెకు మద్దతు తెలియజేసిన డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.వీఆర్ఏలకు రూ.5 వేలు విరాళం ఇచ్చిన డాక్టర్ చల్లా, గౌతు నాగు ముద్దుల మనవడు జస్విక్ ప్రణయ్.



**ఆలమూరు సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):**గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం నాటికి 13వ రోజుకు చేరింది. ఆలమూరు మండల వీఆర్ఏల సంఘాం చేస్తున్న సమ్మెకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మద్దతు తెలియజేసి,సంఘీభావాన్ని తెలియజేశారు.ఈ సందర్బంగా డాక్టర్ చల్లా, గౌతు సుబ్రహ్మణ్యం(నాగు)ముద్దుల మనవడు జస్విక్ ప్రణయ్ వీఆర్ఏలకు రూ.5 వేలు విరాళం ఇచ్చినారు.ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిన ఈ రోజులలో వీఆర్ఏలకు ఇస్తున్న రూ. 10,500 జీతం ఏ మాత్రం సరిపోదని,ఈ జీతంతో ఇద్దరు ముగ్గురు పిల్లల ఉన్న వారు కుటుంబాన్ని పోషించడం చాలా కష్టం అని, వీఆర్ఏలు కోరుచున్నట్లు తెలంగాణలో ఇస్తున్న పే స్కేల్స్ ఇక్కడ కూడా కూటమి ప్రభుత్వం వీఆర్ఏలకు ఇవ్వాలని,వారికి కనీసం రూ. 30 వేలు జీతం ఇవ్వాలని, 13 రోజులుగా చేస్తున్న వీఆర్ఏల సమ్మెను విరమించెలా ప్రభుత్వం స్పందించాలని, వారి డిమాండ్స్ నెరవేర్చాలని డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇషాక్, సెక్రటరీ కె శివరామారావు, ఉపాధ్యక్షుడు భువనగిరి ఏసు, సలహాదారుడు గూనపల్లి నాగేశ్వరరావు, ట్రెజరర్ కుందేటి శ్రీను, సభ్యులు యార్లగడ్డ జీవరత్నం, ఏడిద వెంకటాద్రి, బూరీగ మంగా లక్ష్మీ, చోడవరపు రామలక్ష్మి, కోట లక్ష్మీ, షేక్ బషీర్ బిబి,మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## స్థానిక నంద్యాల పట్టణంలో భగత్ సింగ్ 19వ జయంతిని ఎఐవై ఎఫ్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు

**నంద్యాల:సెప్టెంబర్=28 ప్రజాజ్యోతి** ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగ రాముడు మాట్లాడుతూ భగత్ సింగ్ గారి ఆశయసదనకోసమై యువత ఆయన జయంతి సందర్భంగా ఆయన బావాలను యువతి యువకులు ముందుకు తీసుకుని వెళ్లి దేశాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా భగతసింగ్ గారు 1907 సెప్టెంబర్ 28న పంగా గ్రామంలో జన్మించారు ఆయన కుటుంబం అంతట దేశభక్తి వాతావరణం ఉండేది భగత్ సింగ్ చిన్నతనంలోనే జలియన్ వాలాబాగ్ ఉదాంతం ఆయన మనసు తీవ్రంగా కలచి వేసింది ఆ సంఘటనే ఆయనను భారతదేశ స్వతంత్ర పోరాటం వైపు నడిపించింది భగత్ సింగ్ కేవలం ఆవేశం ఉన్న పోరాటయోధులే మాత్రమే కాదు గొప్ప ఆలోచనపరుడు మరియు దేశానికి స్వేచ్ఛ అంటే కేవలం బ్రిటిష్ పాలన ముగియడమే కాదని సమాజంలో దోపిడీ రహిత వాతావరణం ఏర్పడటమే నిజమైన స్వాతంత్రం అని ఆయన నమ్మారు చంద్రశేఖర్ ఆజాద్, రాజు గురు సుక్కు దేవ్ వంటి వీరులతో కలిసి ఆయన "హిందుస్థాన్ సోషల్ సోషలిస్టు పబ్లిక్ అసోసియేషన్" ద్వారా విప్లవాన్ని ముందుకు నడిపించారు బ్రిటిష్ ప్రభుత్వం అన్నివేత ధోరణికి నిరసనగా సెంట్రల్ అసెంబ్లీలో మామూలు విసిరి తప్పించుకోకుండా ఇంకిలాబా జిందాబాద్ విప్లవం వర్ధిల్లాలి అని నినాదిస్తూ ధైర్యంగా అరెస్టయ్యారు 1931 మార్చి 23న కేవలం 23 ఏళ్ల చిన్న




వయసులోనే భగత్ సింగ్ రాజ్గురు సుకుదేవులతో కలిసి నవ్వుతూ ఉరికంబానేక్కారు ఆయన చూపిన ధైర్యం చేసిన త్యాగం భారతదేశ యువతలో అపారమైన దేశభక్తిని నింపాయి ఈరోజు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ ఆయన వంటి వేలాది మంది త్యాగాల ఫలితమే భగత్ సింగ్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లడం మనం ఆయనకిచ్చి నిజమైన నివాళి ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఉదయ్ మంజునాథ్ శివ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## కండ్లకు గంతలు కట్టుకుని 12వ రోజు వీఆర్ఏల నిరసన



**బనగానపల్లె:సెప్టెంబర్=28 ప్రజాజ్యోతి బనగానపల్లె:** ఏపీ వీఆర్ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) చేపట్టిన సమ్మె సోమవారం 12వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏలు కండ్లకు గంతలు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వీఆర్ఏలు తెలంగాణ తరహాలో పే స్కేలు అమలు చేయాలని, వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని, నామినీ వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని, 60 ఏళ్లు పైబడిన వీఆర్ఏల కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలు నిరసన చేస్తున్న సమయంలో బనగానపల్లె డివిజన్ ఆర్డీఓ నరేంద్ర రెడ్డి మరియు బనగానపల్లె మండల తహసీల్దార్ చంద్ర శేఖర్ సమ్మె శిబిరం వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు తమ సమస్యలు, ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. వీఆర్ఏల సమస్యలను విన్న ఆర్డీఓ నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ వీఆర్ఏలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు, డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల వీఆర్ఏ సంఘం అధ్యక్షులు గౌస్‌పీరా, వైస్ ప్రెసిడెంట్ తలారి బాలుడు, తలారి సుబ్రహ్మణ్యం, కే. హరిబాబు మరియు తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏలు కోరారు.

# వైసిపి నుండి టిడిపిలోకి 15 కుటుంబాలు చేరిక

**టిడిపిలో చేరిన వారికి పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు నారాయణ స్వామి**

**గుంతకల్లు సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణం లోని బెంచ్ కొట్టాల 42వ వార్డుకు సంబంధించి న మాజీ కౌన్సిలర్ విద్యా రాణీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపికీ చెందిన నా యకులు 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగినది. పార్టీలో చేరిన వారికీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పసుపు కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. పార్టీలు చేరిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తెలుగు దేశం పార్టీలోకి చేరడం జరిగిందని తెలిపారు. జరగబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి తరపున ఎవరికి అవకాశం ఇచ్చిన కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థిని గెలిపించుకుని తీరుతామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి అనేది జరగలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు సంవత్సరాలలోనే గుంతకల్లు నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైసీపీ నుండి టిడిపి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారు జయరాం, విజయ్, శివ, డేవిడ్, డానియల్, ప్రభాకర్, స్వప్న, ప్రవీణ, అరుణ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బండారు ఆనంద్, అంజి, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, గుణ, నగరా డోన వీరేష్, ఎల్లప్ప, అరుణ్ కుమార్, అశోక్ కుమార్, బొట్టు కుల్లాయప్ప, ఇందిరమ్మ



మరియు గుంతకల్లు పట్టణం మరియు మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది.

## చొప్పెల్ల గవర్నమెంట్ ఆసుపత్రి వెనుక వీధిలో ఘనంగా జరిగిన అన్నసంతర్పణ.



**ఆలమూరు సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ గవర్నమెంట్ ఆసుపత్రి వెనుక వీధిలో బాల గణపతి కమిటీ ఆధ్వర్యములో వినాయక చవితి నవరాత్రులు అనంతరం సోమవారం అత్యంత ఘనంగా అన్నసంతర్పణ జరిగింది.ఇక్కడ గణపతి నవరాత్రులు ఉత్సవాలు జరపడం ఇది ఇరవై అయిద సంవత్సరం అని, ఈ సంవత్సరం దాతల సహాయ సహకారాలతో అన్నసంతర్పణ చాలా ఘనంగా జరిగిందని, సుమారు 5 వేలది మంది వరకు వచ్చి స్వామి వారి అన్న ప్రసాదాన్ని భుజించారని బాల గణపతి కమిటీ సభ్యులు తెలిపారు.వినాయక చవితి నవరాత్రులు,అన్నసంతర్పణ కార్యక్రమాలు బాగా జరగడానికి సహకరించిన దాతలందరికి బాల గణపతి కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలియజేసారు.

## భగత్ సింగ్ సేవలు చిరస్మరణీయం: బియస్ వైటి ఛైర్మన్ చందు



**బనగానపల్లె:సెప్టెంబర్=28 ప్రజాజ్యోతి బనగానపల్లె:** భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడైన భగత్ సింగ్ సేవలు చిరస్మరణీయమని బి ఎస్ వై టి ఛైర్మన్ చందు కొనియాడారు. సోమవారం భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా బనగానపల్లె పట్టణం కార్యాలయంలో బిజెపి నాయకుడు శివకృష్ణ యాదవ్ కొలిమిగుండ్ల మండలం జనసేన పార్టీ నాయకుడు పృధ్వి గారు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.

## నూతన గృహంలో వైఎస్సార్సీపీ యువజన విభాగం నేత సద్దలకు కాటసాని ఆశీస్సులులి



**నంద్యాల: సెప్టెంబర్ =28 ప్రజాజ్యోతి** ఇటీవల సూరజ్ ఎపిటోమ్ అపార్ట్మెంట్‌లో నూతన గృహప్రవేశం పూర్తి చేసుకున్న వైఎస్సార్సీపీ యువజన విభాగం నాయకుడు, గగ్గటూరు మాజీ సర్పంచ్, 'హెల్పింగ్ హాండ్స్ సొసైటీ' అధినేత సద్దల చంద్రశేఖర్ రెడ్డి–పద్మావతి దంపతులను వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామ్‌భూపాల్ రెడ్డి ఆత్మీయంగా కలిసి ఆశీర్వదించారు.పార్టీ యువజన విభాగంలో చురుగ్గా వ్యవహరిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన సద్దల చంద్రశేఖర్ రెడ్డి నూతన గృహప్రవేశం చేసిన సందర్భంగా కాటసాని రామ్‌భూపాల్ రెడ్డి స్వయంగా వారి నివాసానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి–పద్మావతి దంపతులతో పాటు వారి కుమారుడు సద్దల అనీష్ రెడ్డి, కుటుంబ సభ్యులు లోకేష్ రెడ్డి, అఖిల, భాగ్యమ్మలను అభినందిస్తూ, వారి కుటుంబం సకల శుభాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ, ఇతర రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైఎస్సార్సీపీ నేత సూర్యనారాయణ రెడ్డి, ఎంఐఎం పార్టీ నాయకుడు నారాయణ రెడ్డి, వైసీపీ నాయకులు సుమంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి, శివారెడ్డి, మహేష్ రెడ్డి, గురువారెడ్డి తదితరులు హాజరై సద్దల చంద్రశేఖర్ రెడ్డి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తమ న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలని 13వ రోజు వీఆర్ఏలు ఒంటి కాలిపై నిరసన.



**ఆలమూరు సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):**మండల కేంద్రమైన ఆలమూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట గల ధర్నా చౌక్ లో గ్రామ రెవెన్యూ సహాయకులు(వీఆర్ఏలు)చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం నాటికి13వ రోజుకు చేరింది.తమ న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలని సోమవారం వీఆర్ఏలు ఒంటి కాలిపై నిరసన వ్యక్తం చేసారు. ఆలమూరు మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పే స్కేల్ ఇవ్వాలని, అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని, మరణించిన వీఆర్ఏ కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇషాక్, సెక్రటరీ కంతేటి శివరామారావు, ఉపాధ్యక్షుడు భువనగిరి ఏసు, సలహాదారుడు గూనపల్లి నాగేశ్వరరావు, ట్రెజరర్ కుందేటి శ్రీను, సభ్యులు యార్లగడ్డ జీవరత్నం, ఏడిద వెంకటాద్రి, బూరీగ మంగా లక్ష్మీ, చోడవరపు రామలక్ష్మి, కోట లక్ష్మీ, షేక్ బషీర్ బిబి,మండల వీఆర్ఏలు దీక్షలో పాల్గొన్నారు.

## చొప్పెల్ల గ్రామం తుపాకులగూడెం నివాసులకు డ్రైనేజీ సౌకర్యం, గ్రామంలో లోఓల్టేజ్ లేకుండా ట్రాన్స్ఫార్మర్ వేయండి అని గ్రీవెన్ సెల్ లో వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు.



**ఆలమూరు సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండల పరిధిలోని చొప్పెల్ల గ్రామంలో తుపాకులు గూడెం నివాసులకు డ్రైనేజీ సౌకర్యం లేక చాలా అవస్థలు పడుతున్నారని, అక్కడ ఉన్న సిసి రోడ్డుపై మరలా సిసి రోడ్డు వేయమని, ఈ రోడ్డును ఆనుకొని డ్రైనేజీని నిర్మించమని, అలాగే చొప్పెల్ల గ్రామంలోని శివాలయం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పై సుమారు 250 ఇల్లుల విద్యుత్ మీటర్లు మరియు వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు ఉండటం, దీని వలన అధిక లోడు కారణంగా తరచూ విద్యుత్ కంప్లైంట్స్ వస్తున్నాయని, చాలా సందర్భాల్లో లోఓల్టేజీతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని,దీని వలన తరచూ పవర్ కట్ అవుతుందని,నిబంధనల ప్రకారము 100 విద్యుత్ మీటర్లకు ఒక ట్రాన్స్ఫార్మర్ ఉండాలని, కానీ ఒకే ట్రాన్స్ఫార్మర్ పై 250 మీటర్లు ఉన్నందు వలన విద్యుత్ శాఖ వారు మరియొక ట్రాన్స్ఫార్మర్ వెయ్యాలని లేదా ఈ ట్రాన్స్ఫార్మర్ స్థానములో హెవీ ట్రాన్స్ఫార్మర్ వెయ్యాలని కోరుచూ సోమవారం ఆలమూరు లో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో ఎంపీడీవో ఏ రాజు, ఎమ్మార్వో కె కుశరాజు లకు వినతి పత్రం ఇచ్చిన చొప్పెల్ల గ్రామస్తులైన బిజెపి ఆలమూరు మండల అధ్యక్షుడు సుంకర శ్రీరాములు(శ్రీరామ్), బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగిరెడ్డి స్వామి.

## వీఆర్ఏ సమస్యలు వెంటనే పరిష్కరించాలి




**ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 28, చెన్నూరు** చెన్నూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట సహాయ నిరాకరణ ఉద్యమం..వీఆర్ఏ సమస్యలను వెంటనే పరిష్కరించాలని చేపట్టిన కార్యక్రమం నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా అర్హులైన వీఆర్ఏలకు విఆర్ఓ గా పదోన్నతి కల్పించాలని అలాగే టెండర్లు, వాచ్మెన్‌గా వన్ టైం సెటిల్మెంట్ ద్వారా పదోన్నతి కల్పించాలని వారు కోరారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఉన్న పే స్కేల్ కల్పించాలని నామిని పనిచేస్తున్న వారికి పదోన్నతులు కల్పించాలని వారు కోరారు. పదోన్నతిలో30 శాతం నుండి 80శాతానికి పెంచాలని ఆర్ డిమాండ్ చేశారు. డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అలాకాని పక్షంలో రాష్ట్ర నాయకుల ఉద్యమాన్ని ఇస్తామని వారన్నారు. అనంతరం డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ విజయ్ కుమారి కి అందజేశారు . తాసిల్దార్ కార్యాలయం వద్దనే వంట చేసి పక్కనే భోం చేసినారు వీఆర్ఏలు నవీన్, కాసిం, మండలంలోని వీఆర్వోలు పాల్గొన్నారు

## నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు!

**'మా మట్టి -- మా నీరు -- మా హక్కు' నినాదంతో మోటార్‌సైకిల్ యాత్ర**

**అక్టోబర్ 1 నుండి 5 వరకు సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరి**

**వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన సిపిఎం జిల్లా నేత మర్లపాటి నాగేశ్వరరావు**



**ఎటపాక, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తుది దశకు చేరుకున్నా, నిర్వాసితుల పునరావాసం మాత్రం ప్రారంభ దశలోనే మిగిలిపోయిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు మండిపడ్డారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం, విలీన గ్రామాల అభివృద్ధి కోసమే సిపిఎం ఆధ్వర్యంలో అక్టోబర్ 1 నుండి 5 వరకు మోటార్‌సైకిల్ యాత్ర చేపడుతున్నట్లు ప్రకటించారు. సోమవారం మురుమూరు గ్రామంలో ఈ యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.

**అసంపూర్తిగా కాలనీలు.. కానరాని మౌలిక వసతులు**

ఈ సందర్భంగా మర్లపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్మిస్తున్న పునరావాస కాలనీలన్నీ అసంపూర్తిగా ఉన్నాయని, కనీస మౌలిక వసతులు కల్పించకుండా నిర్వాసితుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎటపాక మండలంలో కాంటూరు లెక్కల ప్రకారం ఏ ఒక్క గ్రామం పరిధిలోకి రాలేదని చెబుతున్నప్పటికీ, ఏటా గోదావరి వరదలకు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2022 వరద ముంపును ప్రామాణికంగా తీసుకుని మండలంలోని ముంపు గ్రామాలన్నిటికీ పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.

**భూములు తీసుకుని 15 ఏళ్లు.. ప్యాకేజీ అతీగతీ లేదు!**

రైతుల నుంచి భూములు లాక్కుని 15 ఏళ్లు గడుస్తున్నా.. నేటికీ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఎప్పటికి వస్తుందో తెలియని అయోమయ స్థితిలో ఎటపాక మండల ప్రజలు ఉన్నారన్నారు. కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా ఒకే విడతలో బాధితులందరికీ సమగ్ర పునరావాసం కల్పించాలని, నిర్వాసితులకు పూర్తి న్యాయం చేసిన తర్వాతే ప్రాజెక్టును ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

**కన్నాయిగూడెం నుండి ప్రారంభం.. చింతూరు ఐటీడీఏ వద్ద ధర్నా**

"మా మట్టి -- మా నీరు -- మా హక్కు" నినాదంతో సాగే ఈ మోటార్‌సైకిల్ యాత్ర అక్టోబర్ 1న ఉదయం 10 గంటలకు మండలంలోని కన్నాయిగూడెం నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. అక్టోబర్ 5న చింతూరు ఐటీడీఏ కార్యాలయం వద్ద మహా ప్రదర్శన, ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పోడు భూముల పట్టాలు, ముంపు రైతుల సమస్యల పరిష్కారం కోసం సాగే ఈ పోరాటంలో ప్రజలు, నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐ.వెంకటేశ్వర్లు (ఐవి), మండల కార్యదర్శి కాకా అర్జున్ దొర, మండల కమిటీ సభ్యులు పి.బాలకృష్ణ, సోందే రామారావు, పూనెం వెంకట్రావు, జంగిలి సంపత్, నాయకులు సోయం వీరమ్మ, పర్సిక ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ పోటీలకు ప్రతిభ చాటిన హోళగుంద విద్యార్థులు

**రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక**



**హోళగుంద, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి న్యూస్ –** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హోళగుంద విద్యార్థులు షూటింగ్ బాల్ క్రీడలో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈఓ 2 కబీర్ సాబ్ తెలిపారు. ఈ నెల 25న కర్నూలులోని గుడ్ షెప్పర్డ్ స్కూల్‌లో నిర్వహించిన 9వ ఆంధ్రప్రదేశ్ ఇంటర్–డిస్ట్రిక్ట్ షూటింగ్ బాల్ ఛాంపియన్‌షిప్––2026 (సీనియర్ మెన్ ఉ ఉమెన్) పోటీల్లో హోళగుంద జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్న 10వ తరగతి 'బి' విభాగానికి చెందిన మణిశంకర్, అభిరామ్, 'దీ' విభాగానికి చెందిన అరుణ్, సాయికుమార్, 'జ' విభాగానికి చెందిన రమేష్, 'ఇ' విభాగానికి చెందిన ఇషాన్, సూర్య పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారన్నారు.వీరిలో మణిశంకర్, అభిరామ్ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. అక్టోబర్ 11, 12 తేదీల్లో గుంటూరులోని బి ఎస్ ఎస్ బి జూనియర్ కళాశాలలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ 2 పీ. కబీర్ సాబ్ విద్యార్థులను అభినందించి, వారికి సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ ఎం యూనుస్ , పీ.డీ., ఉపాధ్యాయులు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## బుట్టాయిగూడెం శివాలయంలో ఘనంగా అన్నప్రసాద సేవ

**సోమవారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన ఆలయం**



**ఎటపాక, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** పవిత్ర సోమవారం సందర్భంగా ఎటపాక మండలం బుట్టాయిగూడెం గ్రామంలోని శ్రీ శివాలయం భక్తులతో కిటకిటలాడింది. సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కూనవరం గ్రామానికి చెందిన పునుగుపాటి రామారావు (లేట్)––సావిత్రి దంపతులు ఈ అన్నప్రసాద సేవకు సహకరించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులు, దాతల సహకారంతో ప్రతి సోమవారం ఆలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సేవాభావంతో ముందుకు వచ్చిన పునుగుపాటి రామారావు––సావిత్రి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక గ్రామస్తులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సోమవారం కావడంతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది.

## ప్రజా సమస్యలపై పోలీసుల ప్రత్యేక దృష్టి




**బాపట్ల సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్పీ సిహెచ్.చంద్రమౌళి అర్జీదారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.కుటుంబ కలహాలు, భూ వివాదాలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 43 అర్జీలను స్వీకరించారు. సమస్యలను చట్టపరిధిలో పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో పీజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావుతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు పటిష్ఠ భద్రతా చర్యలు

**రేపల్లెలో ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ ఉమామహేశ్వర్**



**రేపల్లె సెప్టెంబరు 28 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్టోబర్ 1న రేపల్లెలో నిర్వహించే 'పేదల సేవలో' కార్యక్రమం నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సీఎం ప్రోగ్రామ్ కో,ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ తో కలిసి రేపల్లెలోని కీలక ప్రాంతాలను పరిశీలించారు.ముఖ్యమంత్రి పాల్గొనే ప్రజా వేదిక, హెలిప్యాడ్, పింఛన్ లబ్ధిదారుడి నివాసానికి వెళ్లే మార్గంతో పాటు సీఎం కాన్వాయ్ ప్రయాణించే రహదారులను పరిశీలించి భద్రతా పరంగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.హెలిప్యాడ్, సభా ప్రాంగణం, రహదారుల వెంట భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకలు, బందోబస్తు తదితర అంశాలపై పోలీసు అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. సీఎం పర్యటన సజావుగా జరిగేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## సీ.ఈ.సీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి.

సీ.పీ.ఎం డిమాండ్.

అనంతగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన.



**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 28. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం.భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీ.పీ.ఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అనంతగిరి మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు, నాయకులు చేరి కేంద్ర ఎన్నికల సంఘం ఏకపక్ష పోకడలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీ.పీ..ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ కేంద్రంలోని అధికార బీ.జే.పీ పార్టీకి తొత్తుగా మారి ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన వివాదాస్పద నిర్ణయాల వల్ల దాదాపు 13.కోట్ల మంది ఓటర్ల హక్కులను కాలరాశారని, నిబంధనలకు విరుద్ధంగా వారి పేర్లను ఓట్ల జాబితా నుండి తొలగించారని ఆరోపించారు.ఓట్ల తొలగింపునకు వ్యతిరేకంగా ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద లక్షలాది మంది ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు సుదీర్ఘ పోరాటం చేస్తున్నాయని నాయకులు గుర్తుచేశారు. సీ.ఈ.సీ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయకుంటే, భవిష్యత్తులో ప్రజల ఓటు హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా మరిన్ని ఉధృత పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు .ఈ నిరసన ప్రజా ఆందోళన కార్యక్రమంలో సీ.పీ.ఎం మండల కార్యదర్శి కిల్లో మోస్య, మండల కమిటీ సభ్యులు సీవేరి కొండలరావు, గెమ్మెల దేవన్న, చిన్న గంగులు, జన్ని సుబ్బారావు, చంద్రన్నతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సంకల్పం గొప్పదే సహాకారం ఎంతో అవసరం!..

ట్రూత్ ఇవాంజ్ కల్ చర్చి పాస్టర్ కృపారావు!..



**వరరామచంద్రాపురం, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** సంకల్పం గొప్పదే సహాకారం చేసే అద్భుతమైన హృదయాన్ని ఆదేవుడు ఇవ్వాలని, స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత భోజనం, ఉచిత మెటీరియల్ తో,పాటు విద్యా, ట్యూషన్ ఏర్పాటు చేసినట్లు, ట్రూత్ ఇవాంజ్ కల్ చర్చి, పాస్టర్ కృపారావు, తెలిపారు. సోమవారం, బి.సి, కాలనీలో చింతూరు డివిజన్ పాస్టర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పాస్టర్ కృపారావు మాట్లాడుతూ రెవరెండ్ ధర్మ సెల్ సహాకారంతో పేద విద్యార్థిని, విద్యార్థులకు భోజన వసతుల ఏర్పాటుతో పాటు ట్యూషన్, మేటిరీయల్, అందించామని వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సుమారు60 మంది పాస్టర్లకు ఉచితంగా వాటర్ ఫిల్టర్స్ పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఒక్కొక్క ఫిల్టర్ విలువ సుమారు ఉంటుందని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రతీ ఒక్కరూ పరుశుద్దనీరు త్రాగాలనే సంకల్పంతో ఫిల్టర్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెవరెండ్ ధర్మ సెల్ సహాకారం మరువలేమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు, విద్యార్థినీ, విద్యార్థులు,తదితరులు హాజరయ్యారు.

## జడ్పీ కార్యాలయంపై కలెక్టర్ దృష్టి

పరిశుభ్రత పచ్చదనానికి ప్రాధాన్యం కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల సెప్టెంబరు 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్ది, ప్రజలకు, ఉద్యోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని జడ్పీ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలోని నూతన జడ్పీ కార్యాలయాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. కార్యాలయ భవనం, విభాగాల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, పరిసరాల నిర్వహణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంతో పాటు పచ్చదనం పెంపొందించేలా మొక్కలు నాటాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించేలా విభాగాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యాలయ అభివృద్ధి పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని పంచాయతీరాజ్ ఈఈ, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.కార్యక్రమంలో ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ సత్యనారాయణ, డీఎల్‌డీవో విజయలక్ష్మి, జడ్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యలంకకు రాష్ట్రస్థాయి ఉత్తమ బీచ్ అవార్డు



**బాపట్ల సెప్టెంబరు 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల సూర్యలంక సముద్ర తీరం రాష్ట్రస్థాయిలో ఉత్తమ బీచ్‌గా ఎంపికైంది. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ నిర్వహించిన కార్యక్రమంలో సూర్యలంకకు ఈ గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ హర్షం వ్యక్తం చేశారు. సూర్యలంకకు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించడం బాపట్ల జిల్లా ప్రజలకు గర్వకారణమన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో సూర్యలంకను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం స్వదేశీ దర్శన్ 2.0 కింద మంజూరైన నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బీచ్ వద్ద మౌలిక వసతులు, పర్యాటకుల భద్రత, ఇతర సౌకర్యాలను మెరుగుపరిచే పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సూర్యలంకను మరింత ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ గుర్తింపునకు కృషి చేసిన పర్యాటక శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలిపారు.

# కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ కుమార్ ను వెంటనే విధుల్లో నుంచి తొలగించాలి

### నంద్యాల పట్టణంలో అక్టోబర్ రెండవ తేదీ జరుగు వామపక్ష పార్టీల ర్యాలీని జయప్రదం చేయండి

### సిపిఎం, సీపీఐ, సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) వామపక్ష పార్టీల పిలుపు



**నంద్యాల =సెప్టెంబర్:28ప్రజాజ్యోతి** నంద్యాల పట్టణంలో నీ సిపిఎం జిల్లా కార్యాలయం టీ, నరసింహయ్య భవనంలో వామపక్ష పార్టీల నేతలు తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ప్రక్రుద్దీన్ సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు చౌడప్ప గార్లు మాట్లాడుతూ కేంద్రా ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే విధుల్లో నుంచి తొలగించాలని కోరుతూ వామపక్ష పార్టీల పిలుపు లో భాగంగా అక్టోబర్ రెండవ తేదీ నంద్యాల పట్టణంలో జరగబోయే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ జరగబోయే నిరసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్మికులు ప్రజలు ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ హోం శాఖ మంత్రి అమిర్షా రాజ్యాంగ వ్యవస్థను నియంత్రిస్తున్నారని ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వారి వారి వారి కనుసన్నల్లో పనిచేసే 13 కోట్ల మంది ఓటర్లను తొలగించారని ఇది ప్రజాస్వామ్యానికి దేశానికి ప్రమాదకరమని దీనికి బాధ్యత వహిస్తూ ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే విధుల్లో నుంచి తొలగించి ఓటర్ల జాబితా నుండి అన్యాయంగా తొలగించిన వారి ఓట్లను పునరుద్ధరించాలని ఎన్నికల కమిషనర్ల నియామక వ్యవస్థలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సభ్యుడిగా చేర్చాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరగబోయే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు నంద్యాల పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఎన్నికల ప్రక్రియను గుప్పెట్లో పెట్టుకొని వారికి కావలసిన అధికారాన్ని నిలబెట్టుకునే వీలుగా మోడీ అమిత్ షా కీలుగు బొమ్మ సి ఇ సి నీ తెచ్చిపెట్టి ఏకపక్షంగా చేసుకో పోయారని ఇదే పద్ధతి అనుసరిస్తే దేశంలో ప్రజాస్వామ్యం బ్రతకదని తెలిపారు జ్ఞానేశ్ కుమార్ పై కేసు నమోదు చేసి విచారించాలని కోరారు దేశంలో జరుగుతున్న ఎన్నికల తీరుపై అనేక అనుమానాలు వస్తున్నాయని ఫ్రీ అండ్ ఫెయిర్ గా ఎన్నికలు జరిగేలా చూడాలని ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలపై ప్రజలు చైతన్యం ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని వారు కోరారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి రామచంద్రుడు నాయక్ సిపిఐ పార్టీ జిల్లా నాయకులు డి శ్రీనివాసులు సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వెన్న. బాలవెంకట్, దర్శనం లక్ష్మణ్, ఎమ్మార్ నాయక్ సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కే ఎం డి గౌస్, వెంకటలింగం లో పాల్గొన్నారు

ఇట్లు

అభివందనములతో

వెన్న బాల వెంకట్ సిపిఎం పార్టీ జిల్లా నాయకులు

8639291402

## సేవా సంకల్ప అభియాన్‌లో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన







### డ్రాయింగ్, ఎలక్యూషన్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

**హోళగుంద, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి న్యూస్ -** సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం డ్రాయింగ్, ఎలక్యూషన్/స్పీచ్ పోటీలు నిర్వహించారు. మండల విద్యాధికారులు--1, 2 సుధారాణి, కబీర్ సాబ్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో హోళగుంద మండలంలోని వివిధ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు డ్రాయింగ్ మరియు ప్రసంగ పోటీల్లో తమ సృజనాత్మకత, ప్రతిభను చక్కగా ప్రదర్శించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విజేతలుగా ఎంపిక చేసి బహుమతులు అందజేశారు.అనంతరం మండల విద్యాధికారులు--1, 2, ఉపాధ్యాయులు, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, వక్తృత్వ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# గొల్లప్రోలులో ఘనంగా వాసవి రీజినల్ కాన్ఫరెన్స్





### 115 మంది ఆర్యవైశ్య ప్రతినిధుల హాజరు -- క్లబ్‌లకు అవార్డుల ప్రదానం

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలులోని శ్రీ షిర్డీ సాయిబాబా కల్యాణ మండపంలో ఆదివారం డిస్ట్రిక్ట్ 210ఘా, రీజియన్-3 వాసవి రీజినల్ కాన్ఫరెన్స్ రీజినల్ చైర్మన్ వీఎన్ కేజీసీఎఫ్ దంగేటి శ్రీరామకృష్ణ, లక్ష్మీ మాణిక్యాంబ దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రీజియన్ పరిధిలోని వివిధ వాసవి క్లబ్‌ల నుంచి సుమారు 115 మంది అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, సభ్యులు హాజరయ్యారు.కాన్ఫరెన్స్‌కు ముఖ్య అతిథిగా వీఎన్ గోల్డెన్ స్టార్ కేజీసీఎఫ్ చల్లగండ్ల శంకర్ ప్రసాద్, అబ్జర్వర్‌గా వీఎన్ మామిడి విజయలక్ష్మి, కో-రీజినల్ చైర్మన్ వీఎన్ అమృతవల్లి హాజరయ్యారు. మాస్టర్ ఆఫ్ సెరిమనీస్‌గా వీఎన్ పైడా శ్రీనివాసరావు వ్యవహరించారు.ముందుగా ముఖ్య అతిథికి శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో దర్శనం చేయించి, ఊరేగింపుగా కాన్ఫరెన్స్ ప్రాంగణానికి తీసుకువచ్చారు. అనంతరం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జెండాను ఆవిష్కరించారు. రీజినల్ చైర్మన్ దంపతులకు తల్లిదండ్రుల పాదపూజ నిర్వహించారు. వేదికపై అమ్మవారికి పూలమాల సమర్పించి, జ్యోతి ప్రజ్వలనతో సభను ప్రారంభించారు. కుమారి హిమజ ప్రార్థనా గీతాన్ని ఆలపించగా, ముఖ్య అతిథి ప్రతిజ్ఞ చేయించారు. ప్రపంచ శాంతి కోసం ఒక నిమిషం మౌనం పాటించారు. జాతీయ జెండా, వాసవి అమ్మవారి జెండాలను అతిథులకు అందజేసి, సామూహికంగా జనగణమన, వందేమాతరం గీతాలను ఆలపించారు.రీజినల్ చైర్మన్ దంగేటి శ్రీరామకృష్ణ తన ప్రసంగంలో రీజియన్ పరిధిలోని క్లబ్‌ల పనితీరు, గత ఎనిమిది నెలలుగా నిర్వహించిన సేవా కార్యక్రమాలను వివరించారు. ప్రతి క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులను వేదికపైకి ఆహ్వానించి, వారి క్లబ్‌ల ద్వారా చేపట్టిన కార్యక్రమాలు, రీజినల్ చైర్మన్, జోన్ చైర్మన్ విజిట్లు, క్లబ్‌ల పనితీరు, సీఎంఆర్‌ల సమర్పణ తదితర అంశాలను సమీక్షించారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న క్లబ్‌ల ప్రతినిధులకు అవార్డులు అందజేశారు.ముఖ్య అతిథి చల్లగండ్ల శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఈ ఏడాది చేపట్టిన థీమ్‌లు, సేవా కార్యక్రమాలను వివరించారు. కొత్త సభ్యుల చేరికతో అందించే ప్రోత్సాహకాలు, తక్షణ సహాయ పథకం, రక్షణ కవచం, 60 సంవత్సరాలు దాటిన వారికి స్వర్ణగిరిలో నిర్వహించే షష్టిపూర్తి కార్యక్రమం వంటి పలు సేవా కార్యక్రమాల గురించి వివరించారు.అబ్జర్వర్ మామిడి విజయలక్ష్మి తన నివేదికలో సమావేశం ప్రారంభమైన సమయం, హాజరైన క్లబ్‌ల ప్రతినిధుల సంఖ్య, ప్రదానం చేసిన అవార్డుల వివరాలను వెల్లడించారు. ముఖ్య అతిథులు, అబ్జర్వర్, కో-రీజినల్ చైర్మన్, జోన్ చైర్మన్లు, రీజినల్ సెక్రటరీ తదితరులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. హాజరైన వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమానికి కల్యాణ మండపాన్ని ఉచితంగా అందించిన శ్రీ షిర్డీ సాయి గొల్లపూడి ట్రస్ట్ నిర్వాహకులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కాన్ఫరెన్స్ విజయవంతం కావడానికి సహకరించిన హోమ్ క్లబ్ పీఎస్టీలు, సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్లు వీఎన్ మద్దాల గణేష్, వీఎన్ పులవర్తి సత్యవాణి, రీజినల్ సెక్రటరీ వీఎన్ కేదారిశెట్టి చలపతిరావు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ వీఎన్ బత్తుల ఉమామహేష్, మాజీ రీజినల్ చైర్మన్ వీఎన్ గ్రంధి లచ్చన్నతో పాటు గొల్లప్రోలు వాసవి క్లబ్ అధ్యక్షుడు వీఎన్ కేదారిశెట్టి కృష్ణ, కార్యదర్శి వీఎన్ దంగేటి సూర్యనారాయణ, కోశాధికారి వీఎన్ ఊర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయా సాధనకై, సమసమాజ నిర్మాణానికై పోరాడుదాం

- పచ్చారపల్లి భగత్ సింగ్ యూత్



**హాలహర్వి ప్రజాజ్యోతి :-** భారత స్వాతంత్రోద్యమంలో రాజీలేని పోరాటం చేపట్టిన అమర వీరుడు భగత్ సింగ్ 119 వ జయంతిని హాలహర్వి మండలం పచ్చారపల్లి గ్రామంలోని మారెమ్మ అవ్వ దేవాలయం నందు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పచ్చారపల్లి భగత్ సింగ్ యూత్ జనార్ధన ,రంగన్న మాట్లాడుతూ ఒక దేశం పై మరొక దేశం ఒక జాతి పై మరొక జాతి చేసే దోపిడీ పీడన పోయి సంపూర్ణ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఉరి కొయ్యలను ముద్దాడిన రాజీలేని విప్లవ యువకిషోరం భగత్ సింగ్ అని కొనియాడారు.మన దేశ స్వాతంత్ర్య సంగ్రామంలోని విప్లవ వీరుల వీరగాథలను నేటి విద్యార్థులు, యువతకు తెలియచేయడం చాలా అవసరమని అన్నారు... భగత్ సింగ్ చిన్నతనం నుండే బ్రిటీష్ వాళ్లను దేశం నుండి తరిమివేయాలనే భావన ఉండిదని అన్నారు... నేటి విద్యార్థి, యువత పక్కదారి పట్టి చెడు మార్గంలో వెళుతున్నారని, వాటి స్థానంలో భగత్ సింగ్ లాంటి అమరవీరుల వ్యక్తిత్వాల్లోని నైతిక బలాన్ని, విశిష్ఠ గుణగణాలను నేటి తరం విద్యార్థులు, యువతీ - యువకులు తెలుసుకొని, వాటిని తమ స్వంత జీవితాల్లో అలవరచుకోవడానికి ప్రేరేపించినప్పుడే ఈ చెడు ధోరణుల నుండి అడ్డుకోగలమని అన్నారు... అప్పుడు మాత్రమే సమాజంలో నెలకొన్న సమస్యలపై సామాజిక భాధ్యతతో ముందుకు వెళ్లగలరని, సమసమాజ నిర్మాణానికి పాటుపడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయ్,మల్లేశప్ప,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో ఎన్నికల హామీల అమలు కై ఉద్యమిద్దాం.

డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి సెప్టెంబర్ 28** స్వాతంత్ర్య సమరయోధుడు విప్లవ వీరుడు షహీద్ భగత్ సింగ్ స్ఫూర్తితో పాలకుల ఎన్నికల హామీల అమలు కోసం ఉద్యమిద్దామని, అలాగే అధికారులు భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్ తెలిపారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి మఠం ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నందు భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు గండి సునీల్ కుమార్ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సోమిరెడ్డిపల్లి అరవింద్ లు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో యువతకు అనేక హామీలు ఇచ్చారని వాటిని అధికారం లోకి వచ్చాక విస్మరించారు అన్నారు. కేంద్రం విభజన హామీలో ప్రధానమైంది కడప ఉక్కు నిర్మిస్తామని చెప్పారని గడిచిన ఇన్ని పార్లమెంటు సమావేశాలలో ఒక్క రూపాయి కూడా కేంద్రం కడప ఉక్కు కు నిధులు ఇవ్వలేదని విమర్శించారు.కడప ఉక్కు కోసం రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటు కనీసం మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని చెప్పారు.కానీ ఇంతవరకు అతీగతీ లేదన్నారు. పట్టణంలో యువతకు స్ఫూర్తి ప్రదాత స్వతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నిక హామీల అమలు కోసం పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు సంగటి దేవకుమార్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజకీయ ప్రాధాన్యమే లక్ష్యం వనపర్తి బద్రి

--స్థానిక ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు చారిత్రక నిర్ణయం
--రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి బద్రి




**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి స్టాప్ రిపోర్టర్)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేలా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని మరింత పెంచే చారిత్రక అడుగని రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి వీరభద్రరావు (బద్రి) అన్నారు. సోమవారం ప్రత్తిపాడులో పెరిక సంఘ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని బద్రి పేర్కొన్నారు. చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించడం బీసీలకు మరింత ప్రాతినిధ్యం కల్పించే దిశగా కీలక నిర్ణయమన్నారు. బీసీలకు రాజకీయంగా గుర్తింపు తీసుకురావడంలో తెలుగు దేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. బీసీలను సంఘటితం చేసి రాజకీయ, సామాజికంగా ముందుకు తీసుకెళ్లేందుకు టీడీపీ ప్రభుత్వాలు అనేక కార్యక్రమా లు చేపట్టాయని చెప్పారు. టీడీపీతో బీసీలకు నాలుగు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ వివిధ పథకాలు, కార్యక్రమాల ద్వారా రూ.32,534 కోట్లు ఖర్చు చేసినట్లు బద్రి తెలిపారు. రాష్ట్ర జనాభాలో బీసీల వాటా 50.42 శాతంగా ఉందని, సగానికి పైగా ఉన్న బీసీలకు రాజకీయంగా మరిన్ని అవకాశాలు దక్కాల్సిన అవసరం ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలపై అణచివేత జరిగిందని బద్రి విమర్శించారు. బీసీ నాయకులపై దాడులు, హింసకు పాల్పడ్డారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం బీసీలకు అండగా నిలుస్తూ వారి రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకుంటోందన్నారు. రానున్న రోజుల్లో బీసీలు అన్ని రంగాల్లో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగేలా టీడీపీ అధిష్ఠానం దృష్టి సారించిందని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మదినే వెంకన్నదొర, జిల్లా సంఘ నాయకులు వనపర్తి సతీష్, చిలకమర్తి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు

: గొల్లప్రోలు మండలంలో పరిశీలన



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, నీటి ముంపు కారణంగా దెబ్బతిన్న వరి, ప్రత్తి, మొక్కజొన్న, అపరాలు పంటలను సోమవారం మండల వ్యవసాయ అధికారి కేవీవీ సత్యనారాయణ పరిశీలించారు. మండలంలోని గొల్లప్రోలు, చెబ్రోలు, లక్ష్మీపురం, ఏ. విజయనగరం గ్రామాల్లో ఆయన పర్యటించి, నీట మునిగిన పంట పొలాలను స్వయంగా వీక్షించారు. ముఖ్యంగా వరి, ప్రత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దెబ్బతిన్న పంటలను సాధ్యమైనంత వరకు కాపాడుకునేందుకు రైతులు తక్షణమే నీటిని తొలగించాలని ఏఓ సూచించారు. అలాగే పొలంలోని నీటిని పూర్తిగా విడదీసిన తర్వాత.. ఎకరాకు 15 కేజీల పొటాష్, 15 కేజీల యూరియా కలిపి చల్లాలి అన్ని వర్షాల వల్ల వచ్చే బూజు తెగుళ్ల నివారణకు లీటర్ నీటికి 2 మిల్లీలీటర్ల హెక్సాకోనజోల్ చొప్పున కలిపి, ఎకరాకు 200 లీటర్ల మందు ద్రావణాన్ని పిచికారీ చేయాలి అని సూచించారు. ప్రస్తుతం వర్షాలు, నీటిముంపు వల్ల జరిగిన పంట నష్టాలను పరిశీలించి, నమోదు చేసే ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని వ్యవసాయ అధికారి తెలిపారు. నష్టపోయిన రైతుల వివరాలతో కూడిన జాబితాను తయారు చేసి వెంటనే ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. ఇందుకోసం రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ సర్వే అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

**పంటల వారీగా పెట్టుబడి రాయితీ వివరాలు**

వరి: ఎకరాకు రూ. 6,800/- (హెక్టారుకు రూ. 17,000/-)ప్రత్తి: ఎకరాకు రూ. 6,800/- (హెక్టారుకు రూ. 17,000/-)మొక్కజొన్న: ఎకరాకు రూ. 5,000/- (హెక్టారుకు రూ. 12,500/-) అపరాలు (మినుము, పెసర తదితరాలు): ఎకరాకు రూ. 4,000/- (హెక్టారుకు రూ. 10,000/-)పంట నష్టపోయిన రైతులందరూ తమ పరిధిలోని గ్రామ రైతు సేవ కేంద్రం సిబ్బందిని కలిసి వివరాలు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కేవీవీ సత్యనారాయణ తెలియజేశారు.

# కళ్ళకు గంతులు కట్టుకుని వీఆర్ఏలు నిరసన

### వీఆర్ఏల పోరాటానికి మద్దతు తెలిపిన సిఐటియు నాయకులు




**గుంతకల్లు సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని సోమవారం పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయం దగ్గర గుంతకల్లు మండలానికి చెందిన వీఆర్ఏలు కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకుని తమ నిరసనను తెలిపారు. వీఆర్ఏలు చేస్తున్న దీక్షకు సిఐటియు నాయకులు దీక్ష శిబిరమునకు చేరుకుని ఆ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సాకే నాగరాజు మాట్లాడు తూ గ్రామ రెవెన్యూ సహాయకులుగా వీఆర్ఏలు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వానికి ప్రజలకు సేవలను అందిస్తున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం వారికి పే స్కేల్ ను అందించ కుండా గౌరవ వేతనం ను 10,500 రూపాయలు ఇచ్చి వారితో వెట్టిచాకిరిని చేయించుకోవడం జరుగు తున్నది. ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు వారికి సరిపోకపో వడంతో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను అంగీకరించింది వారికి తెలంగాణలో పే స్కేల్ ను అమలుపరిచి రెవెన్యూ శాఖలో వారికి ప్రమోషన్లు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించడం జరిగినది. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం వీఆర్ఏల డిమాండ్లను పరిష్కరించ కుండా వారి పోరాటాన్ని ఆందోళన తీవ్ర నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల కు పే స్కేలును అమలుపరచి నామిని వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలి, ఉన్నత చదువులు చదువుకున్న వారికి రెవెన్యూ శాఖలోనే ప్రమోషన్లు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న వాచ్మెన్ పోస్టులు భర్తీ చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు రాజు, హరి, పెద్దన్న, నాగరాజు మరి సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# పితృదేవతల స్మరణలో పవన్ కళ్యాణ్ అన్నదాన సంకల్పం







**నియోజకవర్గవ్యాప్తంగా అన్నసమారాధన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఓదూరి కిషోర్.. భక్తులకు స్వయంగా భోజనాలు వడ్డింపు**

**పిఠాపురం (ప్రజా జ్యోతి)** పితృదేవతల స్మరణార్థం, పూర్వీకుల ఆశీస్సులు అందరికీ కలగాలనే పవిత్ర సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో చేపట్టిన అన్నదాన కార్యక్రమాలు పిఠాపురం నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నియోజకవర్గంలోని 13 ప్రముఖ ఆలయాల్లో 14 రోజులపాటు నిర్వహిస్తున్న ఈ మహత్తర అన్నసమారాధన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం గొల్లప్రోలు శివాలయంలో రెండో రోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు జనసేన నాయకులు, కార్యకర్తలు అన్నప్రసాదాన్ని వడ్డించి సేవలందించారు.పితృపక్షాల పవిత్ర సమయంలో పూర్వీకులను స్మరించుకుంటూ, వారి ఆత్మశాంతిని ఆకాంక్షిస్తూ అన్నదానం నిర్వహించడం సనాతన సంప్రదాయంలో విశిష్టమైనదని భక్తులు పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ తన వ్యక్తిగత నిధులతో నియోజకవర్గంలోని ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం పట్ల భక్తులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంలో అన్నప్రసాదం అందించడంతో పాటు, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించాలనే సేవాభావాన్ని ఈ కార్యక్రమం చాటిచెబుతోందని పలువురు అభిప్రాయపడ్డారు.

**నియోజకవర్గంలో రెండో రోజు ఏర్పాట్లను పర్యవేక్షించిన ఓదూరి కిషోర్**

పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాల రెండో రోజు సేవా కార్యక్రమాలను జనసేన పార్టీ ఫైవ్‌మెన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్ పర్యవేక్షించారు. నియోజవర్గంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమానికి హాజరైన ఆయన ఆలయ ప్రాంగణంలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు అన్నప్రసాదం అందుతున్న తీరును స్వయంగా తెలుసుకున్నారు. భక్తులతో ముచ్చటిస్తూ కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అన్నదాన కార్యక్రమంలో సేవాభావంతో పాల్గొన్న ఓదూరి కిషోర్ కాసేపు స్వయంగా భక్తులకు భోజనాలు వడ్డించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందిస్తూ సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. నాయకుడిగా కార్యక్రమాన్ని పర్యవేక్షించడమే కాకుండా, భక్తులకు స్వయంగా భోజనాలు వడ్డించడం ద్వారా సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశాన్ని చాటిచెప్పారు. అన్నదానం కోసం వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏర్పాట్లను సమన్వయం చేశారు.ఈ సందర్భంగా ఓదూరి కిషోర్ మాట్లాడుతూ, పితృదేవతల స్మరణార్థం పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో 14 రోజులపాటు నియోజకవర్గంలోని 13 ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించడం అభినందనీయమన్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు అన్నప్రసాదం అందించడం పవిత్రమైన సేవగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఆధ్యాత్మికతతో పాటు సమాజంలో సేవాభావాన్ని, మానవత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో అన్నసమారాధన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగేందుకు జనసేన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్నారని, రానున్న రోజుల్లోనూ నిర్ణీత ఆలయాల్లో భక్తులకు అన్నప్రసాద వితరణ నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.గొల్లప్రోలు శివాలయంలో రెండో రోజు అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగగా, జనసేన నాయకులు, కార్యకర్తలు, ఆలయ సిబ్బంది కార్యక్రమ నిర్వహణలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణలో సహకరించారు. నియోజకవర్గంలోని ఇతర ఆలయాల్లోనూ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అన్నసమారాధన కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

## ప్యాపిలి ఎంఆర్ఓ ఆఫీసులో విఆర్ఏల దీక్షకు ఎంవిఆర్పీఎస్ మద్దతు

**(ప్రజాజ్యోతి న్యూస్): సెప్టెంబర్ 28** ప్యాపిలి మండలంలో విఆర్ఏలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తున్న నిరవధిక దీక్షలకు ఎంవిఆర్పీ ఎస్ రాష్ట్రవ్యాప్తంగా మద్దతుగా నిలవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుల వారు నిర్ణయించారు.అందులో భాగంగా ప్యాపిలి ఎంఆర్ఓ ఆఫీసులో విఆర్ఏలు చేపట్టిన దీక్షకు మద్దతుగా ఎంవిఆర్పీఎస్ నాయకులు బంగి నాగరాజు, మన్యపు బాల రంగయ్య, ప రంగి వెంకటేష్, నూలక పెదరాజు, ఊటకొండ రామకృష్ణ, జింకల ప్రతాప్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్యపు బాల రంగయ్య మాట్లాడుతూ, విఆర్ఏలకు పే స్కేల్ పెంచాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, నాలుగో తరగతి ఉద్యోగులుగా పరిగణించాలని, కారుణ్య నియామకాలు అమలు చేయాలని అన్నారు. విఆర్ఏలు అడుగుతున్న సమస్యలన్నీ సమంజసమైనవేనని,




కనుక ప్రభుత్వం వెంటనే వారి కోరికలు నెరవేర్చాలని ఎంవిఆర్పీఎస్ తరఫున తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రిపోర్టర్ బండి రమేష్

# సుహానా నేచురల్ పవర్ సిస్టం సంస్థ కు ఏపీ ఎక్సెలెన్స్ అవార్డు ప్రధానం




**తాళ్లపూడి, సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి న్యూస్** అతి తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలు పొంది, ఆంధ్రప్రదేశ్ సోలార్ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సంస్థ సుహానా నేచురల్ పవర్ సిస్టం. కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం కేంద్రంగా ప్రారంభమైన ఈ సంస్థ, ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 మెగావాట్లకు పైగా సోలార్ పరికరాలను హోల్‌సేల్‌గా విజయవంతంగా సరఫరా చేసి రికార్డు సృష్టించింది. సందర్భంగా సుహానా అధినేత మాట్లాడుతూ నాణ్యతే మా బలం, సమయపాలనే మా నమ్మకం అని అన్నారు. మార్కెట్లోకి వచ్చిన కొద్ది కాలంలోనే నాణ్యమైన సోలార్ పరికరాలు, నమ్మకమైన సేవలు, వేగవంతమైన మరియు సమయపాలనతో కూడిన డెలివరీతో రాష్ట్రంలోని వందలాది మంది సోలార్ ఇన్‌స్టాలర్లు, డీలర్లు మరియు కస్టమర్ల నమ్మకాన్ని చూరగొన్నాన న్నారు. మా ఈ అంకితభావాన్ని, నాణ్యతా ప్రమాణాలను గుర్తించిన ఫస్ట్ మీడియా సంస్థ, విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఎక్సెలెన్స్ అవార్డు 2026 కార్యక్రమంలో మా సంస్థను ప్రత్యేకంగా సత్కరించడం జరిగింద ని అన్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును ఏపీ ఈపీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అలాగే సంస్థ ప్రయాణంలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ గుర్తింపు నా ఒక్కరి విజయం కాదనీ ఇది మా కస్టమర్లు, మా టీమ్, మా భాగస్వాములు మరియు మాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరి విజయనన్నారు. ఇన్నాళ్లుగా మాపై నమ్మకం ఉంచి, మా సేవల ను ప్రోత్సహించిన ప్రతి ఒక్క కస్టమర్‌కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. మీ నమ్మకమే మా బలం, మీ సంతృప్తే మా విజయానికి అసలైన కొలమానం అని పేర్కొన్నారు.తాళ్లపూడి లాంటి చిన్న మండలం నుండి మొదలై, నేడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి అవార్డు అందుకోవడం పట్ల స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి

# వరద ముంపు ప్రాంతాల్లో!..6 సచివాలయాల పరిధిలో12 మెడికల్ క్యాంపులు నిర్వహించాం!..








## రేఖపల్లి పి.హెచ్.సి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్!..

**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** వరదలు ముంపు ప్రాంతాల్లో ఒకేరోజు 6 సచివాలయాల పరిధిలో12 మెడికల్ క్యాంపులు నిర్వహించినట్లు రేఖపల్లి పి.హెచ్.సి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, చెప్పారు. సోమవారంఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, తోటి వైద్యుల సహకారంతో, రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వరదకు ముంపు గురు అయినటు వంటి గ్రామాలలో ఆరు సచివాలయాలు పరిధిలో 12 క్యాంపులు నిర్వహించామని సూచించారు. వడ్డిగూడెం, వడ్డిగూడెం కాలనీ, అన్నవరం రేఖపల్లి ఎస్టీ కాలనీ పెద్ద మటపల్లి పెద్దగుంపు, బూరుగువాడ, చింతరేగుపల్లి, వెంకంపాలెం చొప్పల్లి, శబరి రాయగూడెం, ముల్కనపల్లి గొల్లగూడెం,గ్రామాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించామని పేర్కొన్నారు. అలాగే డోర్"టూ" డోర్ ఫీవర్ సర్వలెన్స్ చేయటం జరిగిందని, వివరించారు. వరద బాధితులకు గోదావరి నీళ్లు త్రాగవద్దని, వేడి చేసి చల్లార్చిన నీళ్లు త్రాగాలని సూచించారు. కరెంట్ పోల్స్ తాకటం ఎక్కటం చేయెద్దని, గోదావరిలో స్నానాలు చేయటం,చేపలు పట్టడం, వద్దని వివరించారు.అలాగే ప్రతి గ్రామంలో యాంటినెంటల్ కేసెస్ పోస్ట్ నేటల్ కేసెస్ విజిట్ చేసి తగిన జాగ్రత్తలు చెప్పటం జరిగిందని అన్నారు. ఈ క్యాంపులలో 226 ఓ.పి పేషెంట్లను చూడటం వారికి పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగిందని,అలాగే ఆగ్రామాలలో మొన్న వచ్చినటువంటి వర్షం నీళ్లునిల్వ లేకుండాచూడమని గ్రామస్తులకు చెప్పటం అలాగే దోమతెరల వాడకం,తదితర అంశాలపై అవవాహన కల్పించామని చెప్పారు.ప్రతిఇంట్లో దోమతెరకట్టుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగిందని, పంచాయతీ వారిచే ఫాగింగ్ యాంటీ లార్వా ఆపరేషన్ బ్లీచింగ్ చల్లించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. ఈ మెడికల్ క్యాంపుల్లో పి.హెచ్.ఎన్ భద్రకాళి, ఎం.టి.ఎస్ రాజేష్, ఏ.ఎన్.ఎం,లు పార్వతి, లక్ష్మి, మహేశ్వరీ, శశికళ, పున్నమ్మ హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాస్, రత్తయ్య, సత్యనారాయణ సి.హెచ్. ఓ.లు, మంగ, అనూష, పవన్, ఆశలు,తదితరులు పాల్గొన్నారు.

# మామట్టి!..మానీరు!..మా హక్కు!..

## నాలుగు మండలాలలోజరిగే మోటార్ సైకిల్ యాత్రను,విజయవంతం చేయండి!..

## అక్టోబర్ 5న చింతూరు ఐ.టి.డి.ఏ,ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి!..

## సి.పి.ఎం,పార్టీ!..





**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని, పునరావాసం, పరిహారం, పోడు భూముల హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ సీ.పీ.ఎం, పార్టీ, ఆధ్వర్యంలో అక్టోబర్ 1 నుంచి 5వ తేదీ, వరకు నిర్వహించనున్న మోటార్ సైకిల్ యాత్రను మరియు ముగింపు సందర్భంగా 5వ తేదీన చింతూరులో జరిగే ప్రదర్శన, ఐ.టీ.డీ.ఏ,ధర్నాను విజయ వంతం చేయాలని, సి.పి.ఎం,పార్టీ మండల కమిటీ కోరారు. సోమవారం, ఈ సందర్భంగా, మండలంలోని సంతలో అదేవి ధంగా రేఖపల్లి మెయిన్ సెంటర్లో సీ.పీ.ఎం,పార్టీ, బృందం షాపు, షాపుకు, వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు.సీ.పీ.ఎం,జిల్లా కార్యదర్శివర్గ సభ్యు లు సున్నం రాజులు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం, ప్రాజెక్టు నిర్మాణం కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ప్రత్యేక కుటుంబంగా గుర్తించి, కటాఫ్‌తో సంబంధం లేకుండా ప్రత్యేక ప్యాకేజీ, పరిహారం అందించాలని కోరారు. 2013 భూసేకరణ చట్టంప్రకారం ప్రతి నిర్వాసిత కుటుంబానికి పూర్తి స్థాయి పరిహారం చెల్లించడంతో పాటు, గతంలో హామీ ఇచ్చిన 10 లక్షల ఆర్"అండ్" ఆర్ ప్యాకేజీని తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. తప్పుడు సర్వేలు చూపించిన లేడార్ సర్వేను ప్రామాణికంగా చూడకుండా మరలవాస్తవ సర్వేలను జరిపిమండలంలో ముంపు గురవుతున్న గ్రామాలను గుర్తించి మొదటి దశలోనే ఆర్ "అండ్"ఆర్ మరియు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. చింతూరు కేంద్రంగా సూపర్ స్పెషాలిటీ స్థాయి వైద్య సదుపాయాలు కల్పించి, ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని కోరారు. వరదలతో ప్రతిఏటా తీవ్రంగా నష్ట పోతున్న ప్రాంతాల ప్రజలకు సమగ్ర వరద సహాయం, సురక్షితమైన ఎత్తైన ప్రాంతా ల్లో పునరావాస వసతులు కల్పించాలని, గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్ సమస్యలను, పరిష్కరించాలని అన్నారు. చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చింతూరు కేంద్రంగా నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు జీ.వో నంబర్ 3ను పునరుద్ధరించి చట్టబద్ధత కల్పించాలని కోరారు. వి.ఆర్.పురం మండలంలోని రేఖపల్లి, తోటపల్లి, శుద్ధగూడెం, అన్నవరం,రెడ్డి గుంపు, ఉమ్మడివరం, గుర్రంపేట, నూతిగూడెం, చిన్న మట్లపల్లి, సున్నం వారిగూడెం, గ్రామాలను ముంపులో కలపాలి 45.75 మీటర్ల కాంటూర్ పరిధిలోకి పరిమితం చేయకుండా, నిర్వాసిత గ్రామాల న్నింటికీ ఒకేసారి పూర్తిస్థాయి ఆర్"అండ్"ఆర్ ప్యాకేజీ, నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.



"మామట్టి --మానీరు--మా హక్కు" నినాదంతో చేపట్టనున్న ఈ మోటార్ సైకిల్ యాత్ర అక్టోబర్ 1న ఉదయం 10 గంటలకు ఎటపాక మండలం కన్నాయిగూడెం, నుంచి ప్రారంభమవుతుందని నాయకులు తెలిపారు. అక్టోబర్ 5న చింతూరు ఐ.టీ.డీ.ఏ కార్యాలయం వద్ద మహా ప్రదర్శన, ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు .పోలవరం నిర్వాసితుల హక్కుల సాధన కోసం నిర్వహించే ఈయాత్రలో నిర్వాసితులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సోయం చినబాబు, కారం సుందరయ్య మండల నాయకులు పోడియం శ్రీరామ్మూర్తి పూనెం .ప్రదీప్ కుమార్, వడ్లది రమేష్ శ్రీరపు తాతబాబు గుండుపూడి లక్ష్మణరావు కమ్మచిచ్చు సత్యనారాయణ, ప్రజానాట్య మండలి సిహెచ్. సుబ్బారావు, ఆత్మకూరి కాంతారావు, నాల్లారపు ప్రకాష్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సర్పంచ్ పదవి కోసం పోటీపడుతున్న నాయకులు....!!




**జి.కొండూరు :(సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మండల కేంద్ర మైన జి.కొండూరులో త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ అధిష్టానం సర్పంచు గా పోటీ చేయమని ఆదేశిస్తే... పలువురు వైకాపా నేతలు సర్పంచ్‌గా పోటీ చేసే టందుకు ఆసక్తి కనబరుస్తున్నా రు.గతంలో జి. కొండూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలం గా ఉన్నప్పటికీ ఇప్పుడు అయితే మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేడు బలహీన పడిందని చెప్పవచ్చు. గతంలో వైకాపా పార్టీ మండల ఎంపీపీ,మండల జడ్పిటిసి జి.కొండూరు గ్రామపంచాయతీ ని కైవసం చేసుకోని వైకాపా బలంగా ఉందని చెప్పడంలో అతియో శక్తి కాదు.ప్రస్తుతం శాసన సభ్యులుగా ఉన్న వసంత కృష్ణ ప్రసాద్ సారధ్యంలో ఎంపీపీ, జడ్పిటిసి గ్రామపంచాయతీ పదవులను పొందడం జరిగింది.నేడు మండలంలో వైకాపా పార్టీకి దశ-దిశ సూచన చేసే సరైన నాయకుడు లేక ప్రతిపక్ష పార్టీగా...ప్రజా సమస్యలపై సరైన కార్యక్రమాలు చేయక పార్టీ క్యాడర్ డిలా పడిందని పలువురు వైకాపా కార్యకర్తలు బహిరంగానే చెబుతున్నారు.ఇటు గ్రామం జి.కొండూరులోనూ.... మండలంలో ను మంచి ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ ఆ ఓటు బ్యాంకు ని కాపాడుకోవడంలో నాయకత్వం విఫలమైందని చెప్పాలి.ప్రధానంగా జి కొండూరు వైకాపా నుండి సరైన నాయకుడు పోటీకి నిలబడితే గట్టి పోటీ ఇవ్వడమే కాకుండా,సర్పంచ్ పదవిని కైవసం చేసుకునే అవకాశం లేకపోలేదు.పార్టీ అధిష్టానం టికెట్ ఇస్తే సర్పంచ్ పదవికి పోటీ చేయడానికి ప్రధానంగా మాజీ ఎంపీపీ వేములకొండ సాంబయ్య, వేములకొండ తిరుపతిరావు,వైకాపా యువ నేత వేములకొండ నవీన్,మాజీ ఎంపీటీసీ కందుల యేసు రాజు ఈ నలుగురితో పాటు మరో ఇద్దరు పంచాయతీ సర్పంచ్ గా పోటీ చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు."సమయం లేదు మిత్రమా..... " అన్నట్టుగా గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్నాయి.ఇప్పటికే తెలుగుదేశం పార్టీ క్యాడర్ ఇంటింటి ప్రచారంను నిర్వహిస్తూ.... పోటీ చేసే అభ్యర్థులు బహిర్గతం అవుతుండగా... ఇప్పుడు వరకు వైకాపా పార్టీ ఎవరు పోటీ చేసేది తెలియకుండా...? సైలెంట్ గా ఉండడం పై కార్యకర్తలు విస్మయం చెందుతున్నారని చెప్పడంలో అతియో శక్తి కాదు. ఏది....ఏమైనా ఈసారి జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలు చాలా రసవత్తంగా జరుగనున్నాయి.ఏ నాయకునికి సర్పంచు పదవికి పోటీ చేయడానికి అవకాశం వస్తుందో...?ఎవరి పై ఎవరు పోటీ చేయాలనుకున్నా రో....?పూర్తి విషయాలు తెలియాలంటే ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సిందే....!!!

# సైబర్ నేరాలు, మహిళల భద్రతపై అవగాహన

**హెబ్బటం గ్రామంలో గ్రామ సభ నిర్వహించిన ఎస్సై దిలీప్ కుమార్ గురజాల**



**హోళగుంద, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి న్యూస్ -** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటం, మహిళలపై నేరాల నివారణ, రోడ్డు భద్రతా నియమాల పాటింపు తదితర అంశాలపై మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో ఎస్సై దిలీప్ కుమార్ గురజాల గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని హోళగుంద ఎస్సై ప్రజలకు సూచించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి గొడవలు, అల్లర్లు, అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అదేవిధంగా త్వరలో జరగనున్న దేవరగట్టు బన్ని ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# గొల్లప్రోలు మండలంలో భారీ వర్షాలకు ఉద్యాన పంటల నష్టం -- 118 ఎకరాల్లో ప్రాథమిక అంచనా



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలులు మరియు వరదల కారణంగా గొల్లప్రోలు మండలంలో ఉద్యాన పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. ఉద్యానశాఖ అధికారులు సోమవారం నాటికి సేకరించిన వివరాల ప్రకారం.. మండల వ్యాప్తంగా మొత్తం 47.80 హెక్టార్లలో (118.11 ఎకరాలు) ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. అధికారుల ప్రాథమిక నివేదిక ప్రకారం మండలంలో కూరగాయల పంటలకు అత్యధికంగా నష్టం వాటిల్లింది.కూరగాయలు: 45.00 హెక్టార్లు (111.20 ఎకరాలు) బొప్పాయి: 2.00 హెక్టార్లు (4.94 ఎకరాలు)అరటి: 0.80 హెక్టార్లు (1.98 ఎకరాలు) పంట నష్టపోయినట్లు గుర్తించారు.ముఖ్యంగా చెందుర్తి, తాటిపర్తి, ఏ. విజయనగరం, చేబ్రోలు, దుర్గాడ, కొడవలి, వన్నెపూడి గ్రామాల్లో ఈ పంట నష్టం ఎక్కువగా జరిగినట్లు అధికారులు తెలిపారు.ప్రారంభమైన ఎన్యుమరేషన బాధిత గ్రామాల్లో పంట నష్టాలపై క్షేత్రస్థాయిలో ఎన్యుమరేషన్ ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. గ్రామాల్లోని ఉద్యాన, వ్యవసాయ సహాయకులు నేరుగా రైతుల పొలాలను సందర్శించి నష్టాన్ని అంచనా వేస్తున్నారు. నష్టపోయిన పంటల ఫోటోలను కూడా సేకరిస్తున్నారు. పంట నష్టపోయిన రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు ఖాతా వివరాలు, పట్టాదారు పాస్‌బుక్ , సీసీఆర్‌సీ కార్డు జిరాక్స్ ప్రతులను సిద్ధం చేసుకోవాలని అధికారులు సూచించారు. వీటిని క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్న ఉద్యాన లేదా వ్యవసాయ సహాయకులకు అందజేయాలని కోరారు.ఒకవేళ ఇంకా ఎవరైనా ఉద్యాన రైతుల పంట నష్టం వివరాలు ఈ ప్రాథమిక అంచనాలో నమోదు కాకపోయినట్లయితే, ఆయా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. బాధిత రైతులు పిఠాపురం హార్టికల్చర్ ఆఫీసర్ ను గానీ లేదా వారి పరిధిలోని గ్రామ ఉద్యాన/వ్యవసాయ సహాయకులను గానీ నేరుగా సంప్రదించి తమ పంట నష్టం వివరాలను అందజేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## అంగన్‌వాడీ సేవలతో తల్లీబిడ్డలకు భరోసా- సూపర్వైజర్ గుణశేఖరమ్మ



**నందవరం, సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి ):** అంగన్‌వాడీ సేవలతో తల్లీబిడ్డలకు మెరుగైన ఆరోగ్యం, పోషణ, విద్య అందుతాయని సూపర్‌వైజర్ గుణశేఖరమ్మ తెలిపారు. నందవరం అంగన్‌వాడీ కేంద్రం-3లో సోమవారం 'అంగన్‌వాడీ ఉత్సవం' నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, టీకాలు, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రీ-స్కూల్ విద్యతో చిన్నారుల మానసిక, శారీరక, సామాజిక అభివృద్ధికి పునాది వేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో 29 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారులు, గర్భిణులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి వహించాలి

- చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీఓ
- తండ్యాంలో చెత్త సంపద కేంద్రం పరిశీలన
- కేంద్రం పనితీరును పరిశీలించిన ఎంపీడీఓ ఎస్. వాసుదేవరావు

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం తండ్యాం గ్రామంలో ఏర్పాటు చేసిన చెత్త సంపద కేంద్రాన్ని ఎంపీడీఓ ఎస్. వాసుదేవరావు పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, తడి--పొడి చెత్తను వేరు చేయడం, చెత్తను సక్రమంగా సేకరించి వినియోగించు కునే విధానాలను,చెత్త నుండి సేంద్రీయ ఎరువుల తయారీని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, తడి--పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో రోడ్డు ప్రక్కన పేడ దిబ్బలు ఉండరాదని , పేడను స్పందన కేంద్రానికి తరలిస్తే కేంద్రాల్లో వర్మీ కంపోస్టు తయారు చేసి రైతులకు ఎరువుల రూపంలో అందిస్తామని అన్నారు. చెత్త నుండి ఎరువులు తయారు చేసి విక్రయించడం ద్వారా గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీఓ సూచించారు.

## ఏఎస్సై కుటుంబానికి పోలీస్ శాఖ అండ



**గుంటూరు సెప్టెంబరు 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** విధి నిర్వహణలో ఉండగా మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబానికి శాఖాపరంగా అందాల్సిన బీమా పరిహారాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సోమవారం అందజేశారు. నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన వాసిమళ్ల రత్నరాజు కుటుంబానికి గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పథకం కింద పరిహారం అందించారు.కొల్లూరు మండలం ఈపూరు లంకకు చెందిన రత్నరాజు గత జూన్ 13న మృతి చెందారు. ఆయన కుటుంబానికి మంజూరైన రూ.20.45 లక్షల చెక్కును భార్య బుజ్జి, కుమార్తె, కుమారుడికి ఎస్పీ అందించారు.కార్యక్రమంలో గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ అధికారులు, బి-సెక్షన్ సూపరింటెండెంట్ జి.రమాదేవి, రత్నరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చొప్పెల్ల గ్రామం తుపాకులగూడెం నివాసులకు డ్రైనేజీ సౌకర్యం, గ్రామంలో లోఓల్టేజీ లేకుండా అధిక సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ వేయండి అని గ్రీవెన్ సెల్ లో వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు.



**ఆలమూరు సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):**ఆలమూరు మండల పరిధిలోని చొప్పెల్ల గ్రామంలో తుపాకులు గూడెం నివాసులకు డ్రైనేజీ సౌకర్యం లేక చాలా అవస్థలు పడుతున్నారని, అక్కడ ఉన్న సిసి రోడ్డుపై మరలా సిసి రోడ్డు వేయమని, ఈ రోడ్డును ఆనుకొని డ్రైనేజీని నిర్మించమని, అలాగే చొప్పెల్ల గ్రామంలోని శివాలయం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పై సుమారు 250 ఇల్లుల విద్యుత్ కనక్షన్లు మరియు వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు ఉండటం, దీని వలన అధిక లోడు కారణంగా తరచూ విద్యుత్ కంప్లైంట్స్ వస్తున్నాయని, చాలా సందర్భాల్లో లోఓల్టేజీతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని,దీని వలన తరచూ పవర్ కట్ అవుతుందని,నిబంధనల ప్రకారము 100 విద్యుత్ కనక్షన్లకు ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఉండాలని, కానీ ఇక్కడ ఒకే ట్రాన్స్‌ఫార్మర్ పై 250 విద్యుత్ కనక్షన్లు ఉన్నందు వలన విద్యుత్ శాఖ వారు చొప్పెల్ల శివాలయం వద్ద మరియొక ట్రాన్స్‌ఫార్మర్ వెయ్యాలని లేదా ఈ ట్రాన్స్‌ఫార్మర్ స్థానములో అధిక సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ వెయ్యాలని కోరుచూ సోమవారం ఆలమూరు మండల ఆఫీస్ లో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో ఎంపీడీవో ఏ రాజు, ఎమ్మార్వో కె కుశరాజు లకు వినతి పత్రం ఇచ్చిన చొప్పెల్ల గ్రామస్తులైన బిజెపి ఆలమూరు మండల అధ్యక్షుడు సుంకర శ్రీరాములు(శ్రీరామ్),చొప్పెల్ల పిఏసిఎస్ డైరెక్టర్,బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగిరెడ్డి స్వామి.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 138 ఫిర్యాదులు

### చట్ట పరిధిలో సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు
### జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపియస్









**నంద్యాల:సెప్టెంబర్=28 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 28-09-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం ) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపిఎయస్ ఫిర్యాదిదారుల నుంచి 138 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల అలసత్వం వ్యవహరించ రాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అందజేయాలన్నారు.

**ఫిర్యాదులలో కొన్ని**

1).కొలిమిగుండ్ల గ్రామం సర్వే నెంబర్ 75/2 లో 2.13 సెంట్ల వ్యవసాయ భూమి మా పూర్వీకుల నుండి మాకు సంక్రమించిందని సదరు భూమిని కాశీపురం గ్రామానికి చెందిన ఏసన్న శేఖర్ వారు అక్రమంగా ఆన్లైన్లో ఎక్కించుకొని, మా పొలంలోకి అక్రమంగా ప్రవేశించి ట్రాక్టర్ తో పొలం దున్నుతున్నారని, మా పొలంలోకి మేము వెళ్లకుండా ఆటంకం కలుగజేస్తున్నారు. కావున మాయందు దయవుంచి మాకు న్యాయం చేయండని కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన రామచంద్రుడు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 2).నాకు ఐపోన్ కావాలని సెల్ పాయింట్ రాజేష్ కు చెప్పగా దాని ఖరీదు 80,000 అవుతుందని చెప్పాడు దానికి అడ్వాన్స్ 50,000/-ఇస్తే తెప్పిస్తానని చెప్పడంతో 50,000/-ఫోన్ పే ద్వారా చెల్లించాను కానీ ఇంతవరకు ఫోను తెప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా నన్ను మోసం చేసినాడని నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణానికి చెందిన ఖాజా మొహిద్దిన్ జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 3).కొత్తపల్లి గ్రామం సర్వే నెంబర్ 1316 / 2 లో 47 సెంట్ల భూమిని 20 లక్షలకు అమ్ముతానని నా వద్ద నుండి నాలుగు లక్షలు డబ్బులు తీసుకుని మిగిలిన 16 లక్షలు ఇచ్చి పొలం రిజిస్ట్రేషన్ చేయమంటే చేయడం లేదని నాలుగు లక్షలు తిరిగి ఇవ్వడం లేదని, నాపై దయవుంచి నాకు న్యాయం చేయండని కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు విచారించి న్యాయంచేస్తానని జిల్లా ఎస్పీ అన్నారు

# మోటార్‌సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

### నిర్వాసితుల హక్కుల సాధనకు ఐక్యంగా కదలాలి



**కూనవరం సెప్టెంబర్ 28. ప్రజా జ్యోతి కూనవరం :** పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం, రోడ్లు, భూములు, పరిహారం, పునరావాసం, గిరిజనుల హక్కుల సాధన కోసం నాలుగు మండలాల పరిధిలో నిర్వహిస్తున్న మోటార్‌సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బొర్రయ్య సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం కూనవరం కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేసి యాత్ర ఉద్దేశాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులు ఎదుర్కొంటున్న భూములు, పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, పునరావాసం, రహదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మోటార్‌సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాలుగు మండలాల పరిధిలో ఈ నెల 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించడం, పెండింగ్‌లో ఉన్న ఆర్‌అండ్‌ఆర్ సమస్యలను పరిష్కరించడం, భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం, రహదారులను అభివృద్ధి చేయడం, గిరిజనుల హక్కులను పరిరక్షించడం వంటి డిమాండ్లపై ప్రజలను చైతన్యపరచడమే యాత్ర ప్రధాన ఉద్దేశమన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.నిర్వాసితులు, గిరిజనులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మోటార్‌సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. హక్కుల సాధన కోసం జరిగే ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, పాయం సీతారామయ్య, తాళ్లూరి శ్రీనివాసరావు, తెల్లం తమ్మయ్య, పాయం సత్యనారాయణ, కొండ ఈశ్వర్, ఉయిక కన్నయ్య, పాయం కామేష్, కారం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు భరోసా

- క్యాన్సర్ బాధితుడికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2.51 లక్షల ఆర్థిక సాయం
- గోకర్ణపురం గ్రామానికి చెందిన మొజ్జాడ శ్రీనివాసరావుకు వైద్య చికిత్స కోసం ఎల్ఓసీ మంజూరు
- బాధిత కుటుంబానికి అందజేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి ,మాజీ ఎంపీపీ కూన ప్రమీల



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**పొందూరు మండలం గోకర్ణపురం గ్రామానికి చెందిన క్యాన్సర్ బాధితుడు మొజ్జాడ శ్రీనివాసరావుకు వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.2,51,000 ఆర్థిక సహాయం మంజూరైంది. ఎల్ఓసీ కింద మంజూరైన ఈ మొత్తాన్ని ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ సతీమణి, పొందూరు మాజీ ఎంపీపీ కూన ప్రమీల శ్రీకాకుళంలోని తన నివాసం వద్ద బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.క్యాన్సర్ చికిత్సకు భారీగా ఖర్చు అవుతున్న నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న శ్రీనివాసరావు కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.2.51 లక్షల సాయం ఎంతో ఊరటనిచ్చింది.ఈ సందర్భంగా కూన ప్రమీల మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చినా అండగా నిలవడమే తమ లక్ష్యమన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రభుత్వ సహాయం ఎంతో భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఎమ్మెల్యే కూన రవికుమార్ నాయకత్వంలో నియోజక వర్గంలో ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు, కూన ప్రమీలకు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పోడూరు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి ఉత్సవం.





**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 28.** పోడూరులోని అంబటివాని చెరువు అంగన్వాడి సెంటర్లో సిడిపిఓ ఇందిర పర్యవేక్షణలో అంగన్వాడి ఉత్సవం.జరిగింది. కూటమి నాయకులు పాల్గొని అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి లబ్ధిదారులకు వివరించారు. .సూపర్వైజర్ హసీనామాట్లాడుతూ లబ్ధిదారులందరికీ పథకాల తెలియాలని గౌరవ ప్రధానమంత్రి గారైన నరేంద్ర మోడీ గారు సేవాభియాన్ ద్వారా ఈ కార్యక్రమం అంగన్వాడి సెంటర్లో జరుగుతున్నద న్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని గర్భిణీ స్త్రీ నుండి మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల వరకు మంచి ఆహారం తీసుకోవాలని అంగన్వాడీలో అందించే పౌష్టికాహారం, ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథకం మిషన్ వాత్సల్య పథకం, బేటి బచావో బేటి పడావో పథకాలను ,గురించి వివరించారు. జరిగినది ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు రుద్రరాజు రమేష్ రాజు, రవి రాజు బీజేపీ నాయకులు అంగన్వాడి కార్యకర్త భాగ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి ,సహాయకురాలు ఝాన్సీ ఎఎన్ఎం జయంతి ఆశ కార్యకర్త వరలక్ష్మి పాల్గొన్నారు.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.సుధాకర్ రెడ్డి?



**నంద్యాల సెప్టెంబర్ 28:ప్రజాజ్యోతి** సమగ్ర శిక్షా అభియాన్ నంద్యాల జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ (ఏపీసీ) గా బాధ్యతలు స్వీకరించిన కె. సుధాకర్ రెడ్డి, నంద్యాల మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా చార్జ్ తీసుకున్న సందర్భంగా ఆయన మంత్రి ఎన్ఎండి ఫరూక్, యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్‌లకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు సుధాకర్ రెడ్డి కి అభినందనలు తెలియజేస్తూ, జిల్లాలో సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా విద్యాభివృద్ధికి, పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. విద్యారంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పకడ్బందీగా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు

## కంబదూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన : డీఎస్పీ రవిబాబు





**కంబదూరు సెప్టెంబర్:28 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** మండల పోలీస్ స్టేషన్ ను సోమవారం కళ్యాణదుర్గం డీఎస్పీ రవి బాబు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. స్టేషన్ లో నమోదవుతున్న పలు రకాల కేసు ల వివరాలను స్థానిక ఎస్ఐ లోకేష్ కుమార్ ను ఆయన అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరగాళ్లు చేస్తున్న వ్యూహాలను,మోసాలను ,ఎత్తుగడలను అవగాహన కార్యక్రమాలతో ప్రజల్లో కి తీసుకెళ్లి చైతన్యం పరచాలని ఆయన స్థానిక పోలీసులను ఆదేశించారు.ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అనుసరించాలని ఆయన స్థానిక పోలీసులకు సూచన చేశారు.

## వీవర్స్ కాలనీలో చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు.



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి ):** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా వీవర్స్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలైన 60 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే 'వికసిత్ భారత్ 2047' లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణ్ రెడ్డి, ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రబీ మినుము సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి
**- డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి**



**ఎమ్మిగనూరు,సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి ):** రబీ మినుము సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని కేవీకే బనవాసి సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డా. కె. రాఘవేంద్ర చౌదరి సూచించారు. జాతీయ ఆహార భద్రత పథకం ( ఎన్ ఎఫ్ ఎస్ ఎం)లో భాగంగా సి ఎఫ్ ఎల్ డి కింద ఎంపికైన 33 మంది రైతులకు ఎల్ బి జి -932 రకం మినుము విత్తనాల ను పంపిణీ చేశారు.అక్టోబర్ 6 నుంచి నవంబర్ 15 వరకు మినుము సాగుకు అనుకూల సమయమని, ఎకరాకు 10-12 కిలోల విత్తనం సరిపోతుందని తెలిపారు. విత్తన శుద్ధి, కలుపు, నీరు, ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. ఎల్ బిజీ -932 రకం 80-90 రోజుల పంటకాలం కలిగి, పల్లాకు తెగులును తట్టుకునే సామర్థ్యం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో విస్తరణ శాస్త్రవేత్త డా. టి. శ్రీచందన, రైతులు పాల్గొన్నారు.

# జి.కొండూరు తెలుగు తమ్ముళ్లు సర్పంచ్ పదవి కోసం పలువురు ఆశావహులు....!!




**ప్రారంభమైన వెన్నుపోటు, గ్రూపు రాజకీయాలు....!!**

**జి.కొండూరు :(సెప్టెంబర్ 28,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం పలువురు ఆశావుహాలు ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో తెలుగు తమ్ముళ్లు అరడజన్ పైగా సీటు కోసం పోటీ పడుతున్నారు.జి. కొండూరు గ్రామపంచాయతీ సర్పంచ్ పదవిని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవాలంటే.... తెలుగు తమ్ముళ్లు అందరూ ఐక్యతగా....ఏర్పడి ఒక్క మాట మీద నిలబడి, గ్రూపులు విడనాడి టికెట్ ఎవరికి వచ్చిన అందరూ కలిసి సర్పంచ్ పదవిని దక్కించుకోవడం కోసం... పార్టీని గెలిపించుకోవడం కోసం కృషి చేయవలసిన పరిస్థితి ఎంతైనా ఉందని చెప్పవచ్చు. పైకి తెలుగు తమ్ముళ్లు మాలో గ్రూపులు లేవని చెబుతారే కానీ...కలిసి మాత్రం రారు. మొదటి నుండి జి.కొండూరులో తెలుగుదేశం పార్టీలో రెండు మూడు గ్రూపులు ఉన్నప్పటికీ.... రెండు గ్రూపులు వారు పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. దీనికి నిదర్శనం గత నెలలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పై తెలుగు తమ్ముళు కొండూరులో ఇంటింటి ప్రచారం విడివిడిగా నిర్వహించారు. అలాగే గతంలో ఒక నాయకుడు ఇంటి వద్ద శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వచ్చిన సమయంలో... ఒక గ్రూపు వారు రాలేదు. అలాగే ఒక నాయకుని పుట్టినరోజు సందర్భంగా మండల వ్యాప్తంగా నాయకులు,కార్యకర్తలు వచ్చినప్పటికీ.. మరో గ్రూపు నాయకులు రాకపోవడం జరిగింది.ఇలా అనేక కార్యక్రమాలను విడివిడిగా నే తెలుగు తమ్ముళ్లు నిర్వహించారని చెప్పవచ్చు. ఇప్పటికే జి.కొండూరులో వెన్నుపోటు రాజకీయాలు,గ్రూపు వర్గ రాజకీయాలు ప్రారంభ అయ్యాయని ప్రచారం జరుగుతుంది. ఇలాంటి పరిస్థితి కొనసాగితే సర్పంచ్ పదవిని ప్రతిపక్షం పార్టీ వారు కైవసం చేసుకునే పరిస్థితి లేకపోలేదు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ అధిష్టానం కలగ చేసుకోని జి.కొండూరు తెలుగు తమ్ముళ్లు అందరూ ఐక్యతగా ఏర్పరచాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని చెప్పవచ్చు. ఈసారి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి యువతకు అవకాశం ఇవ్వాలని అత్యధిక మంది కోరుతున్నారు. ఈ పరిస్థితుల్లో సర్పంచ్ పదవిని సీట్ ని ఆశించే ఒక యువ నాయకుడు సర్పంచ్ టికెట్ నాది.... గ్యారెంటీ గా నేనే సర్పంచ్ గా పోటీ చేస్తున్నాను.ఎలాంటి ప్రకటనలు అక్కర్లేదు....అంటూ ధీమాతో ఉండగా. మరొక నాయకుడు తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ మాత్రం తనుకు టికెట్ వస్తే సర్పంచు గా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని చెబుతూ...ఇప్పటికే గ్రామంలో ముఖ్య నాయకులను కలుస్తూ... ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. గ్రామంలో నీటి సమస్య వచ్చిన, డ్రైనేజీ సమస్యలు వచ్చిన, గ్రామ ప్రజలు ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తూ... ప్రజల మన్నలను పొందుతున్నారు. అలాగే గ్రామంలో ఎవరైనా చనిపోయిన, ఏదైనా సమస్య ఏర్పడిన బాధితుల వద్దకు వెళ్లి బాధితులను ఓదార్చుతూ...నగదు రూపంలో...బియ్యం రూపంలోనూ బాధితులకు తన వంతు ఆర్థిక చేయూత అందిస్తూ, బాధితులకు అండగా నిలుస్తున్నాడు.పార్టీ కార్యక్రమాలకు సమావేశాలకు నాయకులను, కార్యకర్తలను ఆహ్వానిస్తూ అందరితో కలిసి మెలిసి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడు. పై పెచ్చు ఈ యువనేతకు టెంటు,వాటర్ ప్లాంట్ ఉండడంతో గ్రామంలో అన్ని వర్గాలతో మంచి పరిచయాలు... బంధుత్వాలు కలిగి వివాద రహితుడిగా మంచి పేరు గడిండు.ఏది....ఏమైనా వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రూపులు విడనాడి తెలుగు తమ్ముళ్లు ఐక్యతగా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని టిడిపి కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# పల్లపు వీధిలో సెల్‌టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని ప్రజల వినతి



**గొల్లప్రోలు (ప్రజాజ్యోతి)** గొల్లప్రోలు పట్టణంలోని పల్లపు వీధిలో జనావాసాల మధ్య నిర్మిస్తున్న సెల్‌టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ స్థానిక ప్రజలు సోమవారం పిఠాపురం పాడా అధికారులకు వినతిపత్రం అందజేశారు. పల్లపు వీధిలోని సముదాయ భవనం పై ఇప్పటికే ఒక సెల్‌టవర్ ఉండగా, అదే భవనంపై మరో సెల్‌టవర్ ఏర్పాటుకు ప్రైవేట్ సంస్థ సన్నాహాలు చేస్తోందని స్థానికులు వినతిలో పేర్కొన్నారు. జనావాసాల మధ్య భారీ సెల్‌టవర్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజల భద్రతకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే విద్యుత్ సరఫరా నిలిచిన సమయంలో జనరేటర్ల వినియోగం వల్ల శబ్ద, వాయు కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందని, షార్ట్‌సర్క్యూట్ వంటి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సెల్‌టవర్ నిర్మాణానికి సంబంధించిన అనుమతులను అధికారులు పరిశీలించాలని కోరారు.స్థానికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సెల్‌టవర్ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేసి, సంబంధిత అనుమతులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను పల్లపు వీధి ప్రజలు కోరారు.ఈ కార్యక్రమంలో కొసిరెడ్డి లక్ష్మి,మండపాక లక్ష్మి, కొమ్ము లక్ష్మీ చక్ర నారాయణమ్మ, డి. గౌతమి, జే. సుభాషిని, టి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

# మురళీ రాజు కుటుంబాన్ని పరామర్శించిన జున్నూరి రామారావు,నిమ్మల బుజ్జి



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు ముదునూరి మురళీ రాజు తండ్రి ముదునూరి రామరాజు మృతిచెందారు. ధర్మవరంలోని వారి నివాసానికి సోమవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడు జున్నూరి రామారావు (బాబీ), ఆదిత్యనాథ్ కన్స్ట్రక్షన్స్ అధినేత నిమ్మల అప్పారావు (బుజ్జి) వెళ్లి మురళీ రాజు, ఆయన సోదరుడు సీతారామరాజు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామరాజు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో తుని వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కొయ్యా మురళీకృష్ణ, తొండంగి మండలం మాజీ వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు రౌతు శివ, ఒమ్మంగి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గంటా గంగబాబు తదితరులు పాల్గొన్నారు.

# రంగప్ప చెరువు వద్ద ఎస్టీపీ స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పురపాలక సంఘం రంగప్ప చెరువు సమీపంలో ప్రతిపాదిత మురుగునీటి శుద్ధి ప్లాంట్ స్థలాన్ని జాయింట్ కలెక్టర్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ ప్లాంట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్లాంట్ ఏర్పాటుకు ఎంచుకున్న స్థలం అనుకూలత, చుట్టుపక్కల వాతావరణం, రవాణా సౌకర్యాలు మరియు సాంకేతిక అంశాలను ఆయన నిశితంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. పనుల్లో ఎలాంటి ఆలస్యం లేకుండా, పర్యావరణ నిబంధనలకు లోబడి ప్లాంట్ రూపకల్పన ఉండాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మురుగు నీటి శుద్ధి ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్లాంట్ అందుబాటులోకి వస్తే రంగప్ప చెరువుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు కలుషితం కాకుండా ఉంటాయని పేర్కొన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో కమిషనర్ దివిజ సంపతి, అధికారులు,తహసీల్దార్ వెంకట భాస్కర్,రెవెన్యూ సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కంబదూరు మండలంలో తాగునీటి కష్టాలు
**ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలి: ఏపీ ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు డాబా రమేష్**



**కంబదూరు సెప్టెంబర్:28 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,కంబదూరు:** మండలంలోని 42 గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే ఆయా గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి సమస్యను పరిష్కరించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు డాబా రమేష్ కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామాల్లో ప్రజలు నిత్యావసరాలకు గుక్కెడు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం కొనసాగుతున్నప్పటికీ మండలంలో ఎండాకాల పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. శ్రీరామిరెడ్డి, సత్యసాయి, పంచాయతీరాజ్ శాఖల మంచినీటి ప్రాజెక్టుల ద్వారా నీటి సరఫరా జరుగుతున్నా.. గ్రామాల్లో సమస్య మాత్రం రోజురోజుకూ తీవ్రమవుతోందన్నారు.నీటి కోసం గ్రామాల్లో జల జగడాలు చోటుచేసుకునే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. అధికారులు తక్షణమే ప్రణాళిక రూపొందించి యుద్ధప్రాతిపదికన ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే మహిళలతో కలిసి ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధిస్తామని డాబా రమేష్ హెచ్చరించారు

## రైతులకు ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ



**కంబదూరు సెప్టెంబర్:28 (ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రం నందు సోమవారం ఏవో మహేష్ రైతులకు ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కార్యక్రమం లో భాగంగా ఉలువలను 80% రాయితీతో రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ కేజీ విత్తనం పూర్తి ధర 74 రూపాయలు గాను 59.20 పైసలు సబ్సిడీతో 14.8 రూపాయలతో రైతుకు అందించడం జరుగుతుందన్నారు. ఖరీఫ్ సీజన్ పంట కాలంలో పంట వేయని రైతులకు 80 శాతం రాయితీతో రైతులకు సరఫరా చేయడం జరుగుతుంది. కాబట్టి ఖరీఫ్ లో పంట వేయని రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే పిఎం కిసాన్ లబ్ధిదారులంతా 24 వ విడత నగదు జమ కావాలంటే సంబంధిత సి ఎస్ సి సెంటర్ లో ఈ కేవైసీ చేయించుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, రైతు కేంద్ర సేవ సిబ్బంది, కంబదూరు పంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీరాములు, తలారి ఎర్రిస్వామి, గాజుల మారుతి, డీలర్ సీనా, రవి, ఆకుల నరసింహమూర్తి, పూల ముత్యాలప్ప, హనుమంతరాయుడు, రాజా ,నారాయణప్ప, రామాంజి, యుగంధర్, హమాలీ విజయ్ మల్లికార్జున, రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి





పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 28. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల నుండి లబ్దిదారులైన గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు అల్లూరి పద్మ వర్మ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 ఏళ్ళ ప్రజాసేవ సందర్భంగా నిర్వహిస్తున్న సేవాసంకల్ప కార్యక్రమంలో భాగంగా సోమవారం జిన్నూరులో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో సిడిపిఓ ఇందిర పర్యవేక్షణలో అంగన్వాడీ ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న పాల్గొన్న అల్లూరి పద్మవర్మ మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం పెట్టటంవలన దృడంగా చురుకుగా తయారవుతారన్నారు. రాష్ట్ర అభివృద్ధి లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారని పద్మవర్మ పేర్కొన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి పద్మారావు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు సేవాలోపం లేకుండా పనిచెయ్యాలన్నారు. పాలకొల్లు ఏఎంసి వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే సహకారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పలు అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. గర్భిణీ స్త్రీలు చేయించుకోవలసిన ఆరోగ్య పరీక్షలను, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలను పిల్లల సంరక్షణపట్ల అంగన్వాడీ సూపర్ వైజర్ ఉమారాణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లను కార్యక్రమం లో పాల్గొన్న కూటమి నాయకుల చేతుల మీదుగా సత్కరించారు. మండల బిజెపి అధ్యక్షులు చింతపల్లి రంగశెట్టి రమేష్ శెట్టి మహిళా అధ్యక్షురాలు సిహెచ్ జ్యోతి మండల ప్రధాన కార్యదర్శి బి దివ్య దుర్గ కార్యదర్శి కనుమూరి గోపాలకృష్ణ గ్రామ బిజెపి అధ్యక్షుడు వల్లూరి నాగప్రసాద్ కె నాగబాబు స్థానిక కూటమి నాయకులు అంగన్వాడి టీచర్లు ఏ సునీత ఉషారాణి ఏ లక్ష్మీప్రభ పి రామతీర్థ ఎల్ విజయ పద్మ కె సూర్య కుమారి ఎం కృష్ణకుమారి కే పణీంద్ర కుమారి వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు..

## కంబదూరులో 13 వ రోజు నిరసన ర్యాలీ చేపట్టిన వీఆర్ఏలు



**కంబదూరు సెప్టెంబర్:28 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో వీఆర్ఏలు చేపట్టిన నిరసన సోమవారానికి పదమూడవ రోజుకు చేరుకుంది. ఏపీ వీఆర్ఏల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు విధులను బహిష్కరించి వీఆర్ఏలు నిరసన కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుండి ర్యాలీ గా బయలుదేరి వైయస్సార్ ,పాత పోస్ట్ ఆఫీస్,ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగించి వినతి పత్రం అందజేసే కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ తమకు పే స్కేల్ అమలు చేయాలని, వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలుగా నియమించడంతోపాటు అర్హులైన వారికి కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్లకార్డులు చేతపట్టి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏలు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## కలియుగ వైతాళికుడు గురజాడ



**కర్నూలు జిల్లా: సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)** హాలహర్వి మండలం విరుపాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యంలో వ్యవహారిక భాషకు ప్రాధాన్యం కల్పించి, సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో రచనలు చేసిన మహనీయుడు గురజాడ అప్పారావు అని కొనియాడారు. నాటి సమాజంలో ఉన్న మూఢాచారాలు, సామాజిక రుగ్మతలపై తన రచనల ద్వారా పోరాడి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని తెలిపారు. స్త్రీలపై జరుగుతున్న అన్యాయాలను ఎండగడుతూ 'కన్యాశుల్కం' నాటకం ద్వారా సామాజిక సంస్కరణకు బాటలు వేశారని పేర్కొన్నారు. గురజాడ రచించిన 'దేశమును ప్రేమించుమన్నా, మంచి యన్నది పెంచుమన్నా' దేశభక్తి గేయాన్ని విద్యార్థులు లయబద్ధంగా ఆలపించారు. అలాగే 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ' రచన ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించిన గురజాడ సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామాంజనేయులు, నాగరాజు, ధనలక్ష్మి, హిమశైలజ, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామరాజ్యం కావాలంటే కూటమికి పట్టం కట్టాలి!..

### స్థానిక పోరులో కూటమి అభ్యర్థులను గెలిపించాలి!..

### జిల్లా నాయకులు డి.వి.ఎస్ రమణారెడ్డి!..





**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** రామరాజ్యం కావాలంటే, కూటమికి పట్టం కట్టాలని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను, వివరిస్తూ కూటమిగెలు పేలక్ష్యంగా భారతీయ జనతా పార్టీ (బీ.జే.పీ) కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని,భారతీయ జనతా పార్టీ, జిల్లా ప్రధాన కార్యదర్శి, డి.వి.ఎస్, రమణారెడ్డి, పిలుపునిచ్చారు. సోమవారం వరరామచంద్రాపురం, మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, స్వగృహంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ముత్యాల రాం బాబు, అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరరామచంద్రాపురం, మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు న్యాయం జరగాలంటే కూటమికి ఓటు వేసి అద్భుతమైన విజయాన్ని అందించాలని, విజ్ఞప్తి చేశారు. కొన్ని దుష్ట శక్తులను ఓడించాలని, భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కార్యకర్తలు ఇప్పటినుండే సిద్ధంగా ఉండాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వి.ఆర్. పురం మండలానికి భారీగా నిధులు వస్తున్నప్పటికీ, స్థానికంగా ఉన్న అధికార శక్తులు అభివృద్ధి పనులను అడ్డుకుంటూ నిధులు ఖర్చు కాకుండా చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, మరియు దానిమిత్రపక్షాల అభ్యర్థులను గెలిపిస్తే గిరిజన, గిరిజనేతర పేదలందరికీ సంక్షేమం, అభివృద్ధి అందించి చూపిస్తామని నాయకులు స్పష్టం చేశారు. అలాగే,పోలవరం నిర్వాసితులకు కూటమి ప్రభుత్వమే పూర్తిన్యాయం చేస్తుందని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా సీనియర్ నాయకులు పాయం వెంకయ్య, మాట్లాడుతూ పోలవరం, ప్రాజెక్టును అడ్డం పెట్టుకొని, గిరిజన, గిరిజనేతర నిర్వాసితుల ను, భయాందోళనలకు గురి చేస్తున్నాయని, అటువంటి వారిని ఈ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధిచెప్పి ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కడుపు వెంకటరమణ, జిల్లా మాజీ అసెంబ్లీ కో-కన్వీనర్ కారం దారయ్య,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు తుర్రం అశోక్ కుమార్,గిరిజన మోర్చా డివిజన్ నాయకులు సొంది నాగేశ్వర రావు, తుర్రం వెంకటనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి ఉయిక రత్తయ్య, కడుపు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ తాలూకా మహాసభలను విజయవంతం చేయాలి




**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి ):** ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కల్యాణ మండపంలో సెప్టెంబర్ 29న నిర్వహించనున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ రెండో తాలూకా మహాసభలను విజయవంతం చేయాలని తాలూకా అధ్యక్షుడు ఎస్.కె. షబ్బీర్ పిలుపునిచ్చారు. పాత్రికేయులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా మహాసభలు ఈ నెల 19న విజయవంతంగా నిర్వహించామని, తాలూకా మహాసభలకు జిల్లా కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. సమావేశంలో తాలూకా, నందవరం, గోనెగండ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అధికారులు హామీతో శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం రిలే దీక్ష విరమణ

### తక్షణమే రహదారి మరమ్మత్తులు, నూతన రహదారి నిర్మాణానికి త్వరలోనే నిధులు విడుదల

### బైపాస్ రహదారి భూ సేకరణ పనులను త్వరలోనే పూర్తి చేస్తాం

### దీక్షా పరులకు హామీనిచ్చిన ఆర్ అండ్ బి ఇఇ రాఘవరావు, డిఎస్పీ తిలక్, తహశీల్దార్ సూరిబాబు



**శంఖవరం సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి న్యూస్)** శంఖవరం గ్రామంలో మైనింగ్ టిప్పర్ల రాకపోకల సమస్యను పరిష్కరించాలని, గ్రామంలో గుంతలు పడిన రహదారిని నూతనంగా నిర్మించాలని శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం డిమాండ్ చేస్తూ తలపెట్టిన రిలే నిరాహార దీక్ష 4వ రోజుకు చేరుకోవడంతో ఆర్ అండ్ బి ఇఇ వి రాఘవరావు, పెద్దాపురం డిఎస్పీ తిలక్, తహశీల్దార్ ఎం సూరిబాబు హామీనిచ్చి దీక్ష విరమింపజేసారు. గత కొన్నేళ్ళుగా శంఖవరం గ్రామ ప్రజలకు మట్టితో కూడిన కాలుష్యాన్ని వెదజల్లుతూ, దారుణమైన ట్రాఫిక్ అంతరాయానికి కారణ భూతాలైన భారీ టిప్పర్లతో ప్రజలు అనారోగ్యం పాలుకావడం, ప్రమాదాలకు గురికావడం ఈ ప్రాంతంలో సర్వ సాధారణంగా మారిపోయింది. దీనితో విసిగి, వేసారిపోయిన శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం ఈ సమస్య పరిష్కారినికై గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని రిలే నిరాహార దీక్షకు పిలుపు నిచ్చింది. దీనితో ఈ నెల 25న ప్రారంభించిన రిలే నిరాహార దీక్ష నేడు (28న) 4వ రోజుకు చేరుకుంది. శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం చేపట్టిన ఉద్యమానికి ప్రజల మద్దతుతో పాటు పత్రికలు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డుకు పడిన గుంతలు, ప్రమాదాలు విపరీతంగా వైరల్ చేసాయి. ఈ ఉద్యమానికి రాష్ట్రంలోని ప్రధాన పార్టీలైన బిజెపి జిల్లా పూర్వ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్, వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి అంగూరి లక్ష్మీ శివకుమారి, కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు ఇన్చార్జ్ ఉమ్మిడి వెంకట్రావు, బిసివై పార్టీ ఇన్చార్జ్ గొంపా శివకుమార్ యాదవ్, బిఎస్పీ పార్టీ ఇన్చార్జ్ గునపర్తి అపురూప్ శంఖవరం గ్రామ ప్రధాన సమస్యపై పోరాడుతున్న గ్రామ అభివృద్ధి సేవా సంఘం దీక్షకు తమ సంఘీబావం తెలిపి, మద్దతు నిచ్చి సమస్య పరిష్కరించబడే వరకు అండగా నిలుస్తామన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యమానికి గ్రామంలోనూ, సమీప గ్రామాల ప్రజల నుండి మద్దతు పెరగడంతో ఉద్యమ తీవ్రత పెరుగుతుండడంతో అధికారులు చొరవ చూపి అభివృద్ధి సంఘం చేసిన డిమాండ్లను ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభకు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. దీనితో తక్షణమే శంఖవరం గ్రామ రహదారిపై అతి దారుణంగా పడిన గోతులను గుర్తించిన ఆర్ అండ్ బి అధికారులు 590 మీటర్లు మేర 1కోటి 50లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేసేందుకు నిధులను మంజూరు చేసి, దానికి సంబంధించిన అనుమతి పత్రాన్ని దీక్షా శిభిరం వద్దకు ఆర్ అండ్ బి ఇఇ రాఘవరావు, డిఇ శేషుకుమార్, జెఇ రజని, పెద్దాపురం డిఎస్పీ తిలక్, సిఐ సూర్య అప్పారావు, ఎస్సై శ్రీహరిబాబు, తహశీల్దార్ ఎం సూరిబాబు చేరుకున్నారు. దీక్షలో ఉన్న సంఘం అధ్యక్షుడు మేకల కృష్ణ, ఉపాధ్యక్షుడు గునపర్తి అపురూపు, కార్యదర్శి పర్వత రామకృష్ణ, సహాయ కార్యదర్శి పగడాల మోహన సన్యాసి రావు, కోశాధికారి గుద్దాటి నాగేశ్వరరావు, సభ్యులు రేలంగి వెంకట సత్యనారాయణ, బొమ్మిడి సత్యనారాయణ, పడాల కృష్ణమూర్తి, బొర్రా సత్తిబాబు, బత్తిన తాతాజీ, కొంగు రమేష్ లకు ప్రభుత్వం విడుదల చేసిన మంజూరు పత్రాన్ని తహశీల్దార్ సూరిబాబు చదివి వినిపించారు. అలాగే త్వరలోనే శంఖవరం గ్రామంలోని 3 కిలోమీటర్ల మేర నూతన రహదారి నిర్మాణానికి 5కోట్లు నిధులు కూడా త్వరలోనే మంజూరు కానున్నాయని ఆర్ అండ్ బి ఇఇ రాఘవరావు పేర్కొన్నారు. అలాగే బైపాస్ రహదారి నిర్మాణానికి 3 మార్గాలను పరిశీలించామని, వీటిని మరలా ఆర్ అండ్ బి అధికారులు, మండల సర్వేయర్లు, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించి, నివేదికను ఎమ్మెల్యే సత్యప్రభకు, జిల్లా కలెక్టర్ కు నివేదిస్తామని, వచ్చే ఆరు నెలల్లోనే పనులు పూర్తి కావచ్చుని తహశీల్దార్ సూరిబాబు దీక్షా శిభిరం వద్ద వివరించారు. అనంతరం అధికారులు దీక్షాపరులతో చర్చించి, వారికి అధికారులు, గ్రామస్తులు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసారు. శంఖవరం గ్రామ ప్రజల డిమాండ్ల సాధనతో రిలే దీక్షలు ప్రశాంతంగా ముగియడంతో గ్రామస్తులు, శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం ఆనందం వ్యక్తం చేసారు.

## 710 టన్నుల ఇనుప ఖనిజం, హిటాచీ, రెండు టిప్పర్లు, క్యాంపర్ సీజ్




**బేతంచెర్ల: సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)** బేతంచెర్లమండల పరిధిలోని గుటుపల్లె సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా ఇనుప ఖనిజం తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో కర్నూలు విజిలెన్స్ స్క్వాడ్, బనగానపల్లె, బేతంచెర్ల మైనింగ్ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా తవ్వి నిల్వ ఉంచిన 710 టన్నుల ఇనుప ఖనిజంతో పాటు ఒక హిటాచీ, రెండు టిప్పర్లు, ఒక క్యాంపర్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. కర్నూలు విజిలెన్స్ స్క్వాడ్ ఏడీ అనిత, ఆర్ఐ పురుషోత్తం, బేతంచెర్ల, బనగానపల్లె మైనింగ్ శాఖ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్ ఈ దాడుల్లో పాల్గొన్నారు. అక్రమంగా తవ్విన ఇనుప ఖనిజానికి సంబంధించిన వివరాలపై తహశీల్దార్ నాగమణి, వీఆర్వోకు నివేదికలు అందజేసినట్లు అధికారులు తెలిపారు.

# అంగన్వాడీలతో చిన్నారుల భవిష్యత్తుకు బాట-ఎమ్మెల్యే సత్యప్రభ

**--ఏలేశ్వరంలో ఘనంగా జాతీయ పోషణ మాసోత్సవం**

**--మన అంగన్వాడీ--మన బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ, సుంకర పావని, బిక్కిన విశ్వేశ్వరరావు, మేడిశెట్టి బాబి**

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో సీడీపీఓ పద్మావతి ఆధ్వర్యంలో 9వ జాతీయ పోషణ మాసోత్సవం, 'మన అంగన్వాడీ--మన బాధ్యత' కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నెలరోజుల పాటు నిర్వహిస్తున్న పోషణ మాసోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, రాష్ట్ర మహిళా కార్యదర్శి సుంకర పావని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి హాజరయ్యారు. ముందుగా అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తృణధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఇతర పోషకాహార పదార్థాల ప్రదర్శనను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక, ప్రతిభా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బాలింతలకు ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా సీమంతం నిర్వహించారు. చిన్నారులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో సేవలందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను శాలువా, పూలమాల, జ్ఞాపికలతో సత్కరించారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికల కు సమతుల ఆహారం, పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ, బాలల ఎదుగుదలపై అంగన్వాడీ కేంద్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా లభించే తృణధాన్యాలు, పప్పులు, కూరగాయలతో పోషకాహార వంటకాల తయారీపై ప్రదర్శనలు, పోషణ మేళాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రమణయ్య పేట అంగన్వాడీ కేంద్రానికి చెందిన చిన్నారుల ప్రతిభను అభినందించి ఆశీర్వదించారు. చిన్నారుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న అంగన్వాడీ సిబ్బందిని అభినందించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నెలరోజుల పాటు అంగన్వాడీ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోషణ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా సుపోషిత భారత్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 'మన అంగన్వాడీ--మన బాధ్యత' అనే సందేశంతో ప్రతి కుటుంబం, తల్లిదండ్రులు అంగన్వాడీ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షు రాలు సాయి అపర్ణ, ఏలేశ్వరం రూరల్ మండల, టౌన్ టీడీపీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, మూది నారాయణస్వామి, లింగంపర్తి సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్, అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, నీరుకొండ సత్యనారాయణ, పసల సూరిబాబు, బస్వా మహాలక్ష్మీ ప్రసాద్, మైరాల కనకారావు, బుద్ధ సూర్యప్రకాశ్, సింగిలిదేవి సత్తిరాజు, దొంతంశైలజ, గట్టెం వెంకటరమణ, సత్యంశెట్టి సీతబాబు, పలివెల వెంకటేష్, పలివెల శ్రీనివాస్, అవసరాల సూర్యప్రకాశ్ రావు, కొప్పుల బాబ్జి, సుంకర సత్యనారాయణ, మాగాపు వీరబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రత్తిపాడు, జగ్గంపేట సీడీపీఓలు టీడీఆర్ పద్మావతి, ఎం పూర్ణిమ, సూపర్‌వైజర్లు వరలక్ష్మి, సూర్య కుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, బాలింతలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నరసాపురం - విశాఖపట్నం డైలీ ఎక్స్‌ప్రెస్ రైలు పునరుద్ధరణకు వినతి

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 28.** నరసాపురం నుంచి వైజాగ్ కు రెగ్యులర్ గా డైలీ ట్రైన్ నడపాలని కోరుతూ సోమవారం భీమవరంలోని నరసాపురం పార్లమెంట్ సభ్యుల క్యాంప్ కార్యాలయంలో కేంద్ర మంత్రివర్యులు శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ ను రైల్వే డి అర్ యు సి సి మెంబర్ జక్కంపూడి కుమార్ బీజేపీ నాయకులు పాలకొల్లు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో వ్యక్తిగతంగా కలిసి వినతి పత్రం అందచేశారు. నరసాపురం, పాలకొల్లు, కోనసీమ ప్రాంత ప్రజలు విశాఖపట్నం వెళ్లడానికి ప్రత్యక్ష డైలీ రైలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా చిన్న పిల్లలతో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్లు గౌరవప్రదంగా ప్రయాణించలేక పోతున్నారని కె జి హెచ్, ఇతర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు వెళ్లే రోగులు, నిడదవోలు, భీమవరం వద్ద రైళ్లు మారాల్సి వచ్చి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నరసాపురం, పాలకొల్లు, కోనసీమ నుండి ఆంధ్ర యూనివర్సిటీ, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలకు వెళ్లే విద్యార్థులు, డైలీ బిజినెస్ చేసేవారు, ఆక్వా రైతులు, విశాఖపట్నం లోని పోర్టు, ఫిషింగ్ హార్బర్ ఉద్యోగులు డైలీ రైలు లేక ఇబ్బంది పడుతున్నారని, భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి కనెక్టివిటీ, మరియు నరసాపురం అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి, పాలకొల్లు క్షీరారామం, పంచారామాలు, మావటూరమ్మ, ఫక్కీలు, కేసర రామలింగేశ్వర, పెనుగొండ వాసవి కన్యకా పరమేశ్వరి, ద్రాక్షారామం మాణిక్యాంబ, అన్నవరం సత్యనారాయణ స్వామి, సింహాచలం - సింహాద్రి అప్పన్న, అరకు లోయ వంటి ముఖ్యమైన పుణ్యక్షేత్రాలను కలిపే టూరిజం సర్క్యూట్ గా ఈ రైలు ఎంతో ఉపయోగపడుతుందని, రైల్వే ఆదాయం కూడా పెరుగుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. నరసాపురం - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రైలును తక్షణమే డైలీ రైలుగా పునరుద్ధరించాలని కోరారు. భీమవరం బీజేపీ నాయకులు కొల్లి కొండ ప్రసాద్-కాశీరాజు నాగరాజు చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఉరికొయ్యలను ముద్దాడిన సర్దార్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శం

**భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో విశాఖ ఉక్కును కాపాడుకుందాం**

**మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాటాలకు సిద్ధం కావాలి**

**షాహిద్ భగత్ సింగ్ 119వ జయంతి**

**బేతంచెర్ల: సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)**బేతంచర్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్.యన్నా అధ్యక్షతన సర్దార్ భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా మండల సహాయ కార్యదర్శి డి.దస్తగిరి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు అనంతరం మాట్లాడుతూ...బ్రిటిష్ ముష్కరుల పాలన నుండి దేశ ప్రజలు విముక్తి పొందడం కోసం నా ప్రాణాన్ని త్యాగం చేయడానికి నేను ఎప్పుడూ సిద్ధంగానే వుంటాను, నా ఒక్కడి మరణం కన్నా కోట్లాది ప్రజల శ్రేయస్సే నాకు ముఖ్యం, చీకటి రాజ్యంలో, రాక్షసుల కబంధ హస్తాలలో చిక్కుకొని విల విల్లాడుతున్న భారతీయులకు, యువత ఐక్యత, చైతన్యం, త్యాగమే, ఒక సూర్యుడి లాంటి వెలుగును ఇవ్వగలదని, తెల్ల దొరలను ఈ దేశం నుండి తరిమికొట్టడమే మన లక్ష్యం కావాలి, మన కన్నా, మన కుటుంబం కన్నా, ఈ దేశ స్వాతంత్రం కోసమే మనం కలలు కందాం. ఆ కల నిజం అవ్వడం కోసం నిరంతరం మనం సైనికులుగా పనిచేయాలి. ఈ దేశానికి కావాల్సిన స్వాతంత్ర్యం ముందు నా ప్రాణం గొప్పది కాదు, ఈ దేశం కోసం చావడానికైనా, చంపడానికయినా... నేను ముందువరుసలో ఉంటాను. నన్ను క్షమించమని నేను ఎవర్నీ ప్రాధేయ పడను. నేను ఎవరికీ బానిసను కాదు. శత్రువుకు నేనెప్పుడూ శత్రువుగానే వుంటాను, ఈ దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వాడి చేతిలో ఎన్ని సార్లు మరణించడానికయినా నేను సిద్ధమే! ఉరి కంభాన్ని ముద్దాడుతాను. చావును ఎగతాళి చేస్తాను. నా మరణం వృధా కాదు. నేను మరణించినా నా ఆశయం మరణించదు, దాన్ని ఎవరూ చంపలేరు. నేను ఇచ్చే ఈ నినాదం దేశంలోని కోట్లాది యువత మెదళ్ళల్లో నిలిచిపో తుంది. అది వారి తిరుగుబాటుకు కారణమై.... దేశంలో స్వేచ్ఛా పరిమళాలను వెదజల్లుతుంది. అందుకే నేను ఈ లోకాన్ని విడిచి వెళుతున్నా. బ్రిటీష్ వాడి చేతిలో మరణించడా నికి మళ్ళీ నేను భగత్ సింగ్ గానే పుట్టాలి.. ఈ దేశం కోసం పోరాడుతూనే వుండాలి... ఇంక్విలాబ్ జిందాబాద్ అని సర్దార్ భగత్ సింగ్ చెప్పిన మాటలు యువత గుర్తుకు తెచ్చుకుని పోరాటాల వైపు యువత చైతన్యం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మండల నాయకులు మధు, ప్రదీప్, ఖదీర్,ఎల్లకృష్ణ, గౌరీ ఉదయ్, రమేష్ రెడ్డి, భాస్కర్, దేవరాజు, కార్తీక్, షేక్షావలి, శివ,రవి, బాలు, గోపి, బుజ్జి, చంద్రశేఖర్, మంజునాథ్,విజయ్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు




## బి. కోడూరు మండలం అంగన్‌వాడీ టీచర్లకు ఘన సన్మానం

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బి . కోడూరు అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ శ్రీదేవి, సూపర్వైజర్ సుగుణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవిచంద్ర ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను ఘనంగా సన్మానించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ఎదుగుదలతో పాటు విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడం, చిన్నారుల ఎదుగుదలను పర్యవేక్షించడం, విద్యకు పునాది వేయడం వంటి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, కడప జిల్లా ఉపాధ్యక్షులు తిప్పలూరు రామసుబ్బారెడ్డి, దీూా-1 మరియు బి కోడూరు మండలం ఇంచార్జ్ బిజివేముల భాస్కర్ రెడ్డి, బి కోడూరు మండల అధ్యక్షుడు పోలుబోయిన రవిచంద్ర, కడప జిల్లా ఓబీసీ కార్యదర్శి మున్నెల్లి చిన్నగురయ్య, బద్వేల్ రూరల్ మండల అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, కడప జిల్లా కిసాన్ మోర్చా ఉప అధ్యక్షులు గాజులపల్లి శివా రెడ్డి, మౌనిక, కేశవరెడ్డి, మంజుల రామకృష్ణ, దొమ్మర శ్రీను, వంకదారి జయరామ్ , నుస్సుం గురప్ప,తదితరులు పాల్గొన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది సేవలను గుర్తించి సన్మానించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## పూసల కుల ధ్రువీకరణ సమస్యకు పరిష్కారం



**బేతంచెర్ల: సెప్టెంబర్28(ప్రజా జ్యోతి)** బేతంచర్లపట్టణంలోని కోటపేట ప్రాంతానికి చెందిన పూసల సామాజికవర్గం ప్రజలకు కుల ధ్రువీకరణ పత్రాల్లో బీసీకి బదులు ఓసీగా నమోదు చేస్తుండటంతో వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం బాధితులు సోమవారం కోట్ల సుజాతమ్మను కలిసి సమస్యను వివరించారు.సమస్యను విన్న కోట్ల సుజాతమ్మ సంబంధిత తహసీల్దార్ నాగమణితో మాట్లాడారు. పూసల సామాజికవర్గానికి చెందిన అర్హులైన వారికి బీసీ కుల ధ్రువీకరణ పత్రాలు అందేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. సమస్య పరిష్కారానికి స్పందించిన కోట్ల సుజాతమ్మకు పూసల సామాజికవర్గం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి బుగ్గన ప్రసన్న లక్ష్మి అడ్వకేట్ భాస్కర్ రెడ్డి , మేకల నాగరాజు , రూబెన్ , తదితరులు పాల్గొన్నారు

## రాత్రి ప్రమాదాల నివారణకు కంటి శిభిరం ఏర్పాటు

**- పద్మావతి ఫిల్లింగ్ స్టేషన్‌లో ఉచిత కంటి పరీక్షలు**

**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న కస్టమర్లు, యువత**



**లావేరు ,ప్రజాజ్యోతి న్యూస్:** ఎచ్చెర్ల నియోజకవర్గం లావేరు మండలం తాళ్లవలస సమీపంలోని పద్మావతి ఫిల్లింగ్ స్టేషన్‌లో సోమవారం కంటి శిబిరంజి నిర్వహించారు. రాత్రి సమయంలో కంటి చూపు సమస్యల కారణంగా జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఫిల్లింగ్ స్టేషన్‌కు వచ్చే కస్టమర్ల సౌకర్యార్థం ఈ కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.పద్మావతి ఫిల్లింగ్ స్టేషన్ యజమాని, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ఆధ్వర్యంలో, బీపీసీఎల్ అధికారిణి మన్విత, సాయిరాం, వాసన్ ఐ కేర్ ఆసుపత్రి సిబ్బంది సహకారంతో శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో విశ్వేశ్వరరావు, ముప్పిడి మురళి, దారపు కుర్మారావు, ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు. కస్టమర్లు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన వారందరికీ మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కస్టమర్ల భద్రతను దృష్టిలో పెట్టుకుని కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబలను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని ,ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



**ఆమదాలవలస ,ప్రజాజ్యోతి న్యూస్ :**శ్రీకాకుళం పార్లమెంటరీ పరిధిలో నందిగాం సంతబొమ్మాలి మండలాలలో సోమవారం పలు ఆత్మీయ పరామర్శలలో మాజీ స్పీకర్, వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు,శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ పార్టీ పరిశీలకులు తమ్మినేని సీతారాం,ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పాల్గొన్నారు.నందిగాం మండలం కల్లాడ గ్రామంలో వజ్జల గోపాలకృష్ణ, సిందిరి సాంబమూర్తి ఇటీవల మృతి చెందా.రు ఆ కుటుంబాలను పరామర్శించారు.సంతబొమ్మాలి మండలం గోవిందపురం పంచాయతీ పరిధిలోని మల్లెవలస గ్రామంలో మండపాక నర్సింగరావు మాతృమూర్తి చంద్ర కుమారి అదేవిధంగా ఉమిలాడ గ్రామంలో మాజీ ఎంపీపీ మేరుగ అప్పారావు సోదరుడు మేరుగ రామమూర్తి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను పరామర్శించి ,మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్యాపిలిలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం



**ప్యాపిలి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి న్యూస్):** స్వచ్ఛతా హి సేవా 2026 లో భాగంగా ప్యాపిలి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో టూ బిన్ బ్యాగ్ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, ఈవో నాగేశ్వరరావు, ఎంఎస్ జీవో శివకుమార్ గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఎస్హెచ్జీ మహిళలు పాల్గొన్నారు. చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి బిన్ బ్యాగుల్లో వేయాలని అధికారులు ప్రజలకు సూచించారు. చెత్తను రోడ్లపై వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

# భగత్ సింగ్ ఆశయాలే యువతకు మార్గదర్శకం

**ఏఐ ఎస్ పి కార్యాలయం నందు భగత్ సింగ్ 119 వ జయంతి వేడుకలు**

**తుమ్మల లవకుమార్ ఏ ఐ ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు**




**రాయచోటి సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహా విప్లవ యోధుడు షహీద్ భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా ఆయనకు ఆల్ ఇండియా స్టూడెంట్స్ పవర్ (ఏఐఎస్ పి) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల లవకుమార్ కార్యాలయం నందు ఘన నివాళులు అర్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం, ఆయన ఆలోచనలు నేటి విద్యార్థులు, యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. చిన్న వయస్సులోనే దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన భగత్ సింగ్, యువతలో చైతన్యం, ధైర్యం, ప్రశ్నించే తత్వం పెంపొందించేందుకు స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు.నేటి సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఫీజుల భారం, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో జాప్యం, స్కాలర్‌షిప్ సమస్యలు, ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక వసతుల కొరత, నిరుద్యోగం, విద్యా రంగంలో పెరుగుతున్న ఆర్థిక భారం వంటి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు విద్య అందుబాటులో లేకుండా చేసే పరిస్థితులు ఏర్పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు తమ సమస్యలపై ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో సహజమైన హక్కు అని, వారి గొంతును వినడం ద్వారా సమస్యలకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.భగత్ సింగ్‌ను కేవలం జయంతి రోజున స్మరించుకోవడం కాకుండా, ఆయనలోని అధ్యయనాసక్తి, శాస్త్రీయ దృక్పథం, సామాజిక బాధ్యత, అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యాన్ని యువత అలవర్చుకోవాలి అని పిలుపునిచ్చారు. విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఏ ఐ ఎస్ పి నిరంతరం ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తుందని, విద్యార్థుల హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.భగత్ సింగ్ ఆశయ సాధనకు విద్యార్థి, యువజన పోరాటాల ద్వారానే ఆశయాలు సాధించవచ్చు అన్నారు. నేటి యువత భగత్ సింగ్ చరిత్ర తెలుసుకొని వారి బాటలో నడవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ అరవింద్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు







**- ఎమ్మెల్యే పుట్టా**

**దువ్వూరు, సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్ని సోమవారం శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు ప్రమాదాల్లో గాయపడిన వారిని, మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి అండగా నిలిచారు.

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండల పార్టీ అధ్యక్షుడికి పరామర్శ**

దువ్వూరు మండల టీడీపీ అధ్యక్షులు రమణారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ సమయంలోనైనా అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.

**చింతకుంటలో 2.50 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం**

అనంతరం చింతకుంట గ్రామంలో 2.50 కోట్ల నిధులతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో నిర్మించిన ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా చింతకుంటతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పాత్ర కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య సేవలు, మందులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

**పిల్లల విద్య కోసం 29.36 లక్షల భవనం ప్రారంభం**

దువ్వూరు మండల కేంద్రంలోని బంగ్లా ఆవరణంలో ఉన్న మానసిక ఎదుగుదలలో లోపం ఉన్న పిల్లల విద్య కోసం 29.36 లక్షల నిధులతో నిర్మించిన ప్రత్యేక భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు విద్య, శిక్షణ, అవసరమైన సహాయ సహకారాలు అందేలా ఈ భవనం ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. సమాజంలో ప్రతి చిన్నారికి సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. ఈ పిల్లల కోసం అందుబాటులో ఉన్న సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగిస్తూ, వారికి అవసరమైన విద్యా మరియు శిక్షణా కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**టీడీపీ కార్యకర్త కుటుంబానికి 5 లక్షల బీమా సాయం**



పెద్ద జొన్నవరం గ్రామంలో కొన్ని నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త రేకులగుంట్ల పెద్ద సుబ్బరాయుడు కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే గారు వారికి ధైర్యం చెప్పారు. పార్టీ కార్యకర్త కుటుంబానికి టీడీపీ సభ్యత్వం ద్వారా లభించిన 5 లక్షల ప్రమాద బీమా మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే గారు తెలిపారు. కార్యకర్తలకు కష్టకాలంలో పార్టీ, నాయకత్వం తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత**

దువ్వూరు మండల పర్యటనలో ఒకే రోజు అభివృద్ధి పనుల ప్రారంభం, వైద్య సదుపాయాల విస్తరణ, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల విద్యకు మౌలిక వసతుల కల్పన, ప్రమాద బాధితుల పరామర్శ, పార్టీ కార్యకర్త కుటుంబానికి బీమా సాయం వంటి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం, పార్టీ కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ జవహర్ బాబు, ఎంఈఓ రమణయ్య, వైద్యాధికారులు రోషణి,వికషిత లు, డిప్యూటీ ఎంపీడీఓ హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు మరియు వివిధ శాఖధికారులు,తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ మతోన్మాద, కార్పొరేట్, నిరంకుశ విధానాలను ప్రతిఘటిద్దాం

**సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, విభజన హామీల సాధనకు ఉద్యమిద్దాం**

**కరవు నుంచి శాశ్వత విముక్తి కోసం లక్ష కోట్ల ప్యాకేజీ సాధిద్దాం**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య**



**కడప సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్యపిలుపునిచ్చారు.సోమవారం కడప నగరంలో జరిగిన సీపీఐ ర్యాలీ అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక విలువలను పరిరక్షించడంతో పాటు కార్మికులు, రైతులు, పేదలు, మధ్యతరగతి ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక అభివృద్ధి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల కోసం ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని అన్నారు.రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని జి. ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. కరవు సమస్యకు తాత్కాలిక ఉపశమన చర్యలతో సరిపెట్టకుండా, సాగునీటి వనరుల అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి, చెరువుల పునరుద్ధరణ, భూగర్భ జలాల పెంపు, రైతులకు సాగునీటి భద్రత కల్పించే శాశ్వత చర్యలు చేపట్టాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ కరవు నివారణకు లక్ష కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీ సాధించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి అని ఆయన అన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలు, కరువు ప్రభావిత ప్రాంతాల ప్రజలను కలుపుకుని విస్తృత ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు.సమాజంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, ఉపాధి, విద్య, వైద్యం, ప్రజా సంక్షేమం అందేలా ప్రభుత్వాలు విధానాలు రూపొందించాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించకుండా పరిరక్షించాలని, కార్మికుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో సాగుతున్న పోరాటాలను మరింత విస్తృతం చేయాలని, ప్రజలను సమీకరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఒత్తిడి తీసుకురావాలని జి. ఈశ్వరయ్య పిలుపునిచ్చారు.ప్రజా హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి, కరవు శాశ్వత పరిష్కారం కోసం సీపీఐ ఉద్యమాలను బలోపేతం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## 11 ఎర్రచందనం దుంగలు కారు స్వాధీనం, ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్.



**వీరబల్లి సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి** కడప జిల్లా వీరబల్లి మండల పరిధిలో సీతంపేట సమీపంలో అడవి ప్రాంతంలో ఎర్రచంద దుంగలు అక్రమంగా రవాణా చేస్తున్న సమయంలో సోమవారం తెల్లవారుజామున సమాచారం మేరకు తన సిబ్బందితో వెళ్లి 11 దుంగలును, ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సుస్మిత తెలిపారు. అదేవిధంగా తమిళనాడుకు చెందిన ఒక ముద్దాయిని, కారు డ్రైవర్ ను పట్టుకున్నట్లు ఆమె చెప్పారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరపరుస్తున్నట్లు తెలిపారు. రూరల్ సీఐ సురేష్ రెడ్డి, పోలీస్ సిబ్బందినీ అభినందించాడు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకుని యువత పోరాడాలి

**డీవైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** విప్లవం అంటే తుపాకీ పట్టడం కాదని, సమాజంలో మార్పు కోసం ఆలోచించే ధైర్యమే నిజమైన విప్లవమని డీవైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని అన్నారు. భగత్‌సింగ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. సోమవారం డీవైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముడియం చిన్ని మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో "ఇంక్విలాబ్ జిందాబాద్" నినాదానికి భగత్‌సింగ్ చెరగని ముద్ర వేశారని అన్నారు. చిన్న వయసులోనే బ్రిటిష్ వలస పాలన, దోపిడీ స్వభావాన్ని అర్థం చేసుకుని దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు.యువతలో రాజకీయ చైతన్యం పెంచేందు కు భగత్‌సింగ్ కృషి చేశారని, జైలు జీవితంలోనూ పుస్తకాలు చదువుతూ చరిత్ర, ఆర్థిక శాస్త్రం, సమాజం, రాజకీయాలపై అధ్యయనం చేశారని పేర్కొన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖ్‌దేవ్‌లకు మరణశిక్ష విధించగా, 1931మార్చి 23న లాహోర్ జైలులో ఉరి తీశారని తెలిపారు. కేవలం 23 ఏళ్ల వయసులోనే భగత్‌సింగ్ ప్రాణాలు కోల్పోయినా, ఆయన ఆలోచనలు నేటికీ యువతకు స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు. భగత్‌సింగ్‌ను స్మరించుకోవడం అంటే కేవలం విగ్రహాలకు పూలమాలలు వేయడం కాదని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని ముడియం చిన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె. మస్తాన్ షరీఫ్, కార్యదర్శి ఎస్.కె. ఆదిల్, ఉపాధ్యక్షుడు సుధాకర్, పట్టణ నాయకులు జయరాజ్, కృష్ణయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల మారణకాండపై బీఎస్పీ గర్జన!

**27 మంది దళితుల మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి!లి**

**బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు యుగంధర్ అబ్బవరం డిమాండ్**



**మదనపల్లి సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, వేధింపులు, అనుమానాస్పద మరణాలపై సమగ్ర, నిష్పక్షపాత దర్యాప్తు జరిపించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అన్నమయ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మదనపల్లె చిత్తూరు బస్టాండ్ సర్కిల్, కలెక్టర్ కార్యాలయం సమీపంలో "దళితుల మారణకాండ" పేరుతో భారీ నిరసన సభ నిర్వహించారు. 27 మంది దళితుల మృతుల ఘటనలపై సమగ్ర దర్యాప్తు జరపాలి. బాధిత కుటుంబాలకు న్యాయం చేసి, తగిన పరిహారం అందించాలి.ఘటనలకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలి.అనుమానాస్పద మరణాలపై నిజానిజాలను వెలికితీయాలి. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ, దళితుల ప్రాణాలకు విలువ లేదా? బాధిత కుటుంబాలకు న్యాయం ఎప్పుడు? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతి మరణంపై నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు బీఎస్పీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా బీఎస్పీ!

**దళితులపై దాడులు ఆపాలి -- దోషులను శిక్షించాలి!**

సామాజిక న్యాయమే బీఎస్పీ లక్ష్యం! నిరసన సభ అనంతరం బీఎస్పీ అన్నమయ్య జిల్లా కమిటీ నాయకులు, అసెంబ్లీ స్థాయి నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించి, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి బీఎస్పీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అబ్బవరం యుగంధర్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఇన్‌చార్జీలు మిద్దేపల్లె బాలాజీ, సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, కార్యదర్శి సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, ట్రెజరర్ గంగాధర్, ఈసీ మెంబర్ మోహన్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దంపెట్ల శివకుమార్, ఆర్గనైజర్ అరుణ్ కుమార్, జిల్లా మహిళా కన్వీనర్ సంధ్యారాణి, మదనపల్లె బహుజన నాయకులు, ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులు, ఇన్‌చార్జీలు, బహుజన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిట్స్ కళాశాలలో ఏజెంటిక్ ఏ ఐ మరియు ఐబీఎం స్కిల్స్ బిల్డ్ పై వర్క్‌షాప్ నిర్వహణ





**రామాపురం సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి** విద్యార్థుల్లో అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతలపై జ్ఞానం, ప్రాయోగిక అవగాహన పెంపొందించేందుకు భాస్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్), బండపల్లి, రాయచోటిలో " ఐబిఎం స్కిల్స్ బిల్డ్ ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించి ఏజెంటిక్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)" అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ వర్క్‌షాప్‌ను ఎడునెట్ ఫౌండేషన్, గుంటూరుకు చెందిన మాస్టర్ ట్రైనర్ శ్రీ ఎల్లూరి నరేంద్ర నిర్వహించారు. ఏజెంటిక్ ఏ ఐ భావనలు, అనువర్తనాలు, భవిష్యత్ అవకాశాలపై ఆయన విద్యార్థులకు విలువైన అవగాహన కల్పించారు. ఏఐ ఆధారిత సాంకేతికతల పై అవగాహన పెంపొందించడంతో పాటు, అభ్యాస వనరులు మరియు పరిశ్రమకు అనుగుణమైన నైపుణ్యాభివృద్ధి అవకాశాలను అందించే ఐబిఎం స్కిల్స్ బిల్డ్ ప్లాట్‌ఫారమ్‌ను విద్యార్థులకు పరిచయం చేయడంపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. వర్క్‌షాప్‌లో విద్యార్థులు ప్రాయోగిక అభ్యాస కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, ఏఐ ఏజెంట్లు పనులను ఎలా నిర్వహించగలవు, నిర్ణయాలు ఎలా తీసుకోగలవు, వినియోగదారులతో ఎలా పరస్పర చర్య చేయగలవు, వాస్తవ ప్రపంచ అనువర్తనాలకు ఎలా తోడ్పడగలవు అనే విషయాలను అర్థం చేసుకున్నారు. వేగంగా మారుతున్న ఐటీ పరిశ్రమకు అనుగుణంగా ఆన్‌లైన్ అభ్యాస వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తమ సాంకేతిక నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని శిక్షకుడు విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం కళాశాల చైర్మన్ శ్రీ ఎం. భాస్కర్ మార్గదర్శకత్వంలో, ఏఓ శ్రీమతి జలజ మరియు సి ఎస్ ఈ హెచ్‌ఓడీ షేక్ సుమయ్య సుల్తానా సమన్వయంతో నిర్వహించబడింది. కృత్రిమ మేధస్సులో తాజా అభివృద్ధులపై విద్యార్థులకు అవగాహన కల్పించిన వనరుల వ్యక్తి మరియు నిర్వాహక బృందం కృషిని కళాశాల యాజమాన్యం అభినందించింది. వర్క్‌షాప్‌కు విద్యార్థుల నుంచి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. ఏఐ, ఆటోమేషన్, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై మరింతగా నేర్చుకోవాలనే ఆసక్తిని వారు వ్యక్తం చేశారు. సాంకేతిక జ్ఞానాన్ని బలోపేతం చేసుకుని, తమ కెరీర్ అవకాశాలను మెరుగుపరుచుకోవడానికి ఐబీఎం స్కిల్స్ బిల్డ్ వంటి వేదికలను వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచిస్తూ కార్యక్రమం ముగిసింది.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అండ్ స్టార్టప్స్‌పై అవగాహన కార్యక్రమం







**రాయచోటి సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి** శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సోమవారం నాడు "అవేర్‌నెస్ ప్రోగ్రాం ఆన్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్స్" కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో వ్యాపార ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు, స్టార్టప్‌లపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆఫ్ ఇండియా సీఈవో శ్రీమతి గీత శ్రీ పాల్గొని విద్యార్థులకు ఎంటర్ ప్రెన్యూర్ షిప్, స్టార్టప్‌ల స్థాపన, వ్యాపార అవకాశాలు, ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ఉద్యోగాలను కల్పించే స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు. కొత్త ఆలోచనలను గుర్తించి, వాటిని వ్యాపార అవకాశాలుగా మలుచుకునేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఈ. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎంటర్ ప్రెన్యూర్ షిప్‌కు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానంతో సమాజానికి ఉపయోగపడే వినూత్న ఉత్పత్తులు, సేవలను అభివృద్ధి చేయాలని సూచించారు. స్టార్టప్‌ల ద్వారా యువత తమ ప్రతిభను చాటుకునే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని తెలిపారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ, విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికితీసి కొత్త ఆలోచనలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఎంటర్ ప్రెన్యూర్ షిప్‌పై అవగాహన పెంచుకోవడం ద్వారా భవిష్యత్‌లో స్వయం ఉపాధి అవకాశాలతో పాటు ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు.బేసిక్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ డీన్ డాక్టర్ ఎన్. నాగేంద్ర మాట్లాడుతూ, విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనా విధానం, సమస్య పరిష్కార నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు నిపుణులు అందించే సూచనలను సద్వినియోగం చేసుకుని తమ ఆలోచనలను స్టార్టప్‌లుగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీమతి గీత శ్రీ కళాశాల టింకరింగ్ ల్యాబ్ ను సందర్శించి అది సూచనలు సలహాలను అధ్యాపకులకు సూచించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఈడీసీ సెల్ ఇంచార్జ్ పావని, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరియు స్టార్టప్‌లకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన పొందారు.

# వైఎస్ మాదిరి.. రేవంత్

**హైదరాబాద్ :** తెలంగాణలో త్వరలో జరగనున్న ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నిక కేవలం ఒక సాధారణ నియోజకవర్గ పోరుగానే కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ప్రభావం చూపే హై-వోల్టేజ్ ఫైట్ గా మారుతోంది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి, ఆయన వ్యూహాత్మక ఎత్తుగడలకు ఈ ఎన్నిక ఒక పెద్ద సవాల్‌గా నిలవనుంది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి ఎదుర్కొన్న రాజకీయ సవాళ్లను, నేటి రేవంత్ రెడ్డి రాజకీయ శైలితో బేరీజు వేస్తూ విశ్లేషకులు ఈ ఉపఎన్నికను అత్యంత ప్రతిష్టాత్మకంగా చూస్తున్నారు. ఒకప్పుడు వై.ఎస్.రాజశేఖర రెడ్డి హయాంలో ఇదే తరహా రాజకీయ పరిణామాలు తలెత్తాయి. అప్పుడు దానం నాగేందర్ టీడీపీని వీడి కాంగ్రెస్‌లో చేరి ఆసిఫ్ నగర్ ఉపఎన్నిక బరిలో నిలిచారు. అయితే ఆ ఎన్నికల్లో దానం నాగేందర్ ఓడిపోయారు. అప్పట్లో వైఎస్సార్ ఆ ఎన్నికను వ్యక్తిగతంగా తీసుకోలేదని, అందుకే ఓడిపోయారని చెప్పుకునేవారు.అయితే ఇప్పుడు తెలంగాణ రాజకీయ వాతావరణం పూర్తిగా భిన్నంగా ఉంది. ముఖ్యమంత్రి పీఠంపై ఉన్న రేవంత్ రెడ్డి ప్రతి చిన్న పరిణామాన్ని అత్యంత సూక్ష్మంగా పరిశీలిస్తూ వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ గూటికి చేరిన దానం నాగేందర్ ఎదుర్కొంటున్న ప్రస్తుత రాజకీయ పరిణామాలు, భవిష్యత్ ఎన్నికల దిశను నిర్దేశించడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. కాంగ్రెస్ పార్టీ



అధిష్టానం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, అధికార పార్టీ తరపున ఆయనే బరిలో నిలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.ఖైరతాబాద్ గడ్డపై త్రిముఖ పోరు అనివార్యంగా కనిపిస్తోంది. అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ ఈ ఉపఎన్నికను తమ సత్తా చాటుకునేందుకు సరైన వేదికగా భావిస్తున్నాయి. 2028 అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు ప్రజల నాడి ఎలా ఉందో తెలుసుకోవడానికి ఈ ఉపఎన్నిక ఒక లిట్మస్ టెస్ట్ లాంటిదని అన్ని పార్టీలు నమ్ముతున్నాయి.ఒకవైపు అధికార పార్టీగా సంక్షేమ పథకాలు, పాలనాపరమైన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ భావిస్తుండగా, మరోవైపు క్షేత్రస్థాయిలో తమ పట్టును నిరూపించుకోవడానికి ప్రతిపక్షాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. సుప్రీంకోర్టు తీర్పుల నేపథ్యంలో నియోజకవర్గంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఉందనే ధీమాతో ఉన్న దానం, ప్రత్యర్థుల వ్యూహాలను ఎదుర్కొనేందుకు సరికొత్త ప్రణాళికలు రచిస్తున్నారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార సరళి, పోలీసులు, స్థానిక ప్రజల స్పందన అన్నీ కూడా రాజకీయంగా ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి.ఈ ఉపఎన్నిక కేవలం దానం నాగేందర్ రాజకీయ భవిష్యత్తును మాత్రమే కాదు, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమను కూడా పరీక్షించనుంది. గతంలో వైఎస్సార్ ఎదుర్కొన్న రాజకీయ అడ్డంకులను అధిగమించి, ఈసారి రేవంత్ రెడ్డి సరికొత్త చరిత్రను తిరగరాస్తారా లేదా అనేది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. స్వయంగా సీఎం రంగంలోకి దిగి ప్రచార వ్యూహాలను పర్యవేక్షించే అవకాశం ఉండటంతో, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో కాస్త కాన్ఫిడెన్స్ కనిపిస్తోంది.

## గ్రామకంఠం భూములపై సీఆర్డీఏ క్లారిటీ.. మినహాయింపులకు కటాఫ్ తేదీ ఇదే

**విజయవాడ :** ఏపీ రాజధాని అమరావతి పరిధిలోని గ్రామకంఠం మినహాయింపులపై సీఆర్డీఏ శనివారం స్పష్టత ఇచ్చింది. 08-12-2014ను కటాఫ్ తేదీగా నిర్ణయించి.. ఆ తేదీకి ముందే నిర్మాణాలు ఉన్న భూములు, చదరపు గజాల ప్రాతిపదికన రిజిస్ట్రేషన్లు చేసుకున్న ప్లాట్లను నిబంధనల ప్రకారం మినహాయింపునకు పరిశీలన చేసినట్లు తెలిపింది. గ్రామ నివాస ప్రాంతానికి దూరంగా ఉన్న ఖాళీ వ్యవసాయ భూములు, కటాఫ్ తర్వాత రిజిస్ట్రేషన్లు జరిగిన భూములకు మినహాయింపు వర్తించదని సీఆర్డీఏ తెలిపింది. ఇప్పటికే 6,473.72 ఎకరాలను ఎల్‌పీఎస్ నుంచి మినహాయించినట్లు సీఆర్డీఏ తెలిపింది. కమిటీకి వచ్చిన 685 దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు పేర్కొంది. రికార్డులు, శాటిలైట్ చిత్రాలు, రిజిస్ట్రేషన్ ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. తాజా అప్లికేషన్లు, అభ్యంతరాలను జేసీ ఆధ్వర్యంలోని కమిటీ పరిశీలించి ఖరారు చేస్తుందని సీఆర్డీఏ ఓ ప్రకటనలో తెలిపింది. అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం అన్ని ప్రయోజనాలు అందిస్తామని తెలిపింది. విజయవాడలో దశాబ్దాల నాటి ఇళ్ల పట్టాల సమస్యకు ఏపీ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించింది. పేదల సొంతింటి కలకు భరోసా కల్పించేందుకు రెడీ అయింది. విశాఖలో 28,445 కుటుంబాలకు పట్టాలిచ్చిన తరహాలో ఈనెల 30న విజయవాడలో మరో భారీ కార్యక్రమం చేపట్టనుంది. 24,057 కుటుంబాలకు రూ.9,800 కోట్ల విలువైన భూమిపై క్రమబద్ధీకరణ పట్టాలను సీఎం చంద్రబాబు అందించనున్నారు. ఎన్టీఆర్ హయాంలో ఇచ్చిన పట్టాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ పేదల సొంతింటి కలను నెరవేర్చనున్నారు. ఇళ్ల పట్టాల పంపిణీతో ఒక్కో కుటుంబానికి సుమారు రూ.40 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు ప్రయోజనం చేకూరనుంది. తమ ఇళ్లకు శాశ్వత హక్కులు కల్పించాలని ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు కోరుతున్నారు. వారి కల సాకారం నేడు సాకారం కానుంది. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో ఇళ్ల పట్టాల పంపిణీ జరగనుంది. మొత్తం 15 మండలాల్లోని 617 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 29.86 లక్షల చదరపు గజాల స్థలాలపై లబ్ధిదారులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయనుంది.

## ఎన్ఆర్ఐల భూములే టార్గెట్

**విజయవాడ :** కృష్ణా జిల్లా పెనమలూరులో మోసం బయటపడింది. ఎన్ఆర్ఐల భూములే టార్గెట్ చేస్తూ వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న గ్యాంగ్‌ని పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం ఐదుగురుని అదుపులోకి తీసుకున్నారు. రీసెంట్‌గా విజయవాడ కేదారేశ్వరపేటకు చెందిన బిక్కిన సుబ్బారావుకు సంబంధించిన 800 గజాల భూమిని కొట్టేయడానికి ప్లాన్ చేసుకున్నారు. అయితే ఈ విషయం తెలుసుకున్న సుబ్బారావు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు దర్యాప్తు చేసి ముఠాను అరెస్ట్ చేశారు. ఈ గ్యాంగ్‌లో ఇంకొందరు పరారీలో ఉన్నారని, వారిని అరెస్టు చేసే అవకాశం ఉందని పోలీసులు వెల్లడించారు.కృష్ణా జిల్లా పెనమలూరులో ఘరానా మోసగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎన్ఆర్ఐల పొలాలను, భూములను టార్గెట్ చేస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. బతికి ఉన్నవారు మరణించినట్టు సర్టిఫికెట్లను సృష్టించి, వారికి నకిలీ వారసులను కూడా సిద్ధం చేసి భూములను కొట్టేయడం వీరి పని. అరెస్టైన వారిలో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలకు చెందిన ఎం.ఆదిరెడ్డి, ఎం.వెంకట రమణ ఫణి కుమార్, సాంబశివ ఉదయ భాస్కర్, శివ ఆంజనేయులు, అమలేశ్వర రావు ఉన్నారని గన్నవరం డీఎస్పీ ధర్మేంద్ర తెలిపారు.విజయవాడ కేదారేశ్వరపేటకు చెందిన బిక్కిన సుబ్బారావు దంపతులకు కానూరులో స్థలం ఉంది. వారి కుమార్తె హిమబిందు అమెరికాలో ఉంటున్నారు. ఈ ఫ్యామిలీ విషయం తెలుసుకున్న నిందితులు వారి 833 గజాల స్థలాన్ని స్వాహా చేసేందుకు ప్లాన్ చేశారు. ఇందులోభాగంగా నిందితులు బాధితుడి డాక్యుమెంట్ జెరాక్స్ కాపీని సంపాదించి బతికున్న సుబ్బారావు దంపతులు చనిపోయినట్టు ఫేక్ డెత్ సర్టిఫికెట్‌ను క్రియేట్ చేశారు. అమెరికాలో ఉన్న అసలు కుమార్తె స్థానంలో ప్రకాశం జిల్లాకు చెందిన మరో మహిళను తీసుకొచ్చి ఆమె పేరుతోనే నకిలీ కుటుంబ సభ్యుల సర్టిఫికెట్‌ను క్రియేట్ చేశారు. దాంతో ఆదిరెడ్డి పేరుతో జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ చేయించారు. అనంతరం ఆదిరెడ్డి తన గ్యాంగ్‌లోని మరో వ్యక్తికి ఈ స్థలాన్ని రిజిస్టర్ చేశారు. అయితే ఇక్కడే నిందితులకు ఊహించని ట్విస్ట్ ఎదురైంది. ఆ స్థలాన్ని ఓ వ్యక్తికి అమ్మేందుకు ప్రయత్నించగా అతను స్థలం పూర్వాపరాలను తెలుసుకున్నారు. దీంతో ఆ భూమి అసలు యజమాని బతికే ఉన్నట్టు తెలిసిపోయింది. తన భూమిపై అక్రమ లావాదేవీలు జరుగుతున్న తెలుసుకున్న అసలు ఓనర్ సుబ్బారావు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఈ దొంగ వ్యవహారాన్ని మొత్తం బయటకు తీశారుఈ గ్యాంగ్‌లో ఇంకొందరు పరారీలో ఉన్నారని, వారిని అరెస్టు చేసే అవకాశం ఉందని పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా విదేశాల్లో ఉన్నవాళ్లు తమ భూముల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వాటికి సంబంధించిన ధ్రువపత్రాలను ఎవరికీ ఇవ్వొద్దని సూచించారు. దూరంగా ఉన్న తమ భూములను పర్యవేక్షించాలని సలహా ఇచ్చారు.

## వైసీపీకీ గడ్డుకాలం - రాజీనామాల పర్వం

**విజయనగరం :** స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట వైసీపీకి వరస దెబ్బలు తగులుతున్నాయి. ఆ పార్టీలో రాజీనామాల పర్వం కొనసాగుతోంది. తాజాగా వైసీపీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సొంత నియోజకవర్గమైన చీపురుపల్లిలో మెరకముడిదాం వైసీపీ మండల అధ్యక్షుడుతో పాటు.. 13 గ్రామాలకు చెందిన పలువురు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ముఖ్య నేతలు పార్టీని వీడారు. పైగా వీరంతా చిన్న శ్రీను అడుగుజాడల్లోనే నడుస్తామని చెప్పారు. త్వరలోనే వారంతా తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఈ మధ్య కాలంలో చాలామంది నేతలు ఆ పార్టీ నుంచి దూరమవుతున్నారు. ఇదే విధంగా వైసీపీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సొంత నియోజకవర్గమైన చీపురుపల్లిలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. మెరకముడిదాం మండలంలో పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. దీంతో అక్కడి స్థానిక రాజకీయాలు ఒక్కసారిగా హీట్ ఎక్కాయి. మెరకముడిదాం వైసీపీ మండల అధ్యక్షుడు కోట్ల వెంకట్రావుతో పాటు 13 గ్రామాలకు చెందిన పలువురు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ముఖ్య నేతలు పార్టీని వీడారు. ఈ సందర్భంగా తమ రాజీనామా లెటర్లను వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పంపుతున్నట్టు వారు వెల్లడించారు. కాగా ఇటీవలె బొత్స సత్యనారాయణ 229 అసెంబ్లీ ఎన్నికల్లో తాను చీపురుపల్లినుంచే పోటీ చేస్తానని ప్రకటించారు.ఇదే సమయంలో ఇంతమంది రాజీనామాలు చేయడం వైసీపీకి తీవ్ర ఇబ్బందికర పరిణామంగా మారిందనే చెప్పుకోవాలి.రీసెంట్‌గా బొత్స మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) వైసీపీని వీడీ టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ కూడా భావోద్వేగానికి గురయ్యారు. అయితే ఇప్పుడు మెరకముడిదాం మండలంలో రాజీనామా చేసినవారంతా కూడా చిన్న శ్రీను అడుగుజాడల్లోనే నడుస్తామని చెప్పారు. త్వరలోనే వారంతా తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది.ఏపీలో వైసీపీలో రాజీనామాల పర్వం సాగుతుంది. ఈ మధ్యకాలంలో వరసగా పలువురు కార్యకర్తలతో పాటు కీలక నేతలు సైతం పార్టీని వదిలి వెళ్లిపోయారు. కాకినాడ జిల్లా తునికి చెందిన యనమల కృష్ణుడు వైసీపీకి రిజైన్ చేసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.ఇక బుక్కపట్నం నవీన్ నిశ్చల్ కూడా ఇదే బాటలో నడిచారు. హిందూపురం వైసీపీ మాజీ అధ్యక్షుడు బుక్కపట్నం నవీన్ నిశ్చల్ పార్టీకి రాజీనామా చేసి ఆ లేఖను అధిష్ఠానానికి పంపించారు. ఇక నంద్యాలలో మాజీ సర్పంచ్‌తోపాటు దాదాపు 200 మంది నేతలు, కార్యకర్తలు వైసీపీని వదిలి తెలుగు దేశం పార్టీలో చేరారు. అలాగే గతంలో చీపురుపల్లికి చెందిన ఓ మాజీ జడ్పీటీసీ దంపతులు కూడా పార్టీకి రాజీనామా చేశారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,